
# ఆనందబోధిని



# అమృతసంజీవి లేహ్యము అయఃకాంత భస్మము.

**అనేకులు భుజించి వారివారి దేహరోగములను పోగొట్టుకొని దేహదారుఢ్యముగలిగి ప్రవర్తించునది.**



హిందూదేశమునందు నానా రోగములచే దుఃఖించుచు అధైర్యము చెందిన మనుజులయొక్క వ్యాధులను నివర్తిచేసి ఆరోగ్యమును కలుగజేయుటకై యీ లేహ్య భస్మములను అనేక ద్రవ్య కర్చులతో తయారుచేసి బీదలు మొదలు ఘనవంతులు సహితము భుజించుటకు మా విలువగల అవుషధములను స్వల్పక్రయమునకు విక్రయించు చున్నాము. యీ లేహ్యభస్మములు స్వర్ణరజిత నవరత్న భస్మంబులచేతను, మకరధ్వజ శతపుట అభ్రక సింధూరములచేతను, అపూర్వ మూలికల చూర్ణంబులచేతను, కస్తూరిమిళితంబులగు పొడులచేతను చేయఁబడిన సిద్ధౌవుషధము. యీ ఔషధమును సేవించి ఆరోగ్యవంతులగుదురని దేవుని సదా ప్రార్థించుచున్నాము యీ లేహ్య భస్మములు సంజీవినంటిది. ఈదివ్యౌషధము వృద్ధ కౌమారదశలయందు ఇంద్రియ నష్టముగలిగినను, ఇంద్రియము పలచనబడినను, దీనిని ఒకమండలము అనగా 48 రోజులు సేవించినచో ఆశ్చర్యము కలుగునట్లుగా శుక్లమునువృద్ధిపరచి యౌవనంవతులుగజేసి సకలసుఖముల ననుభవింప తగినశక్తి నిచ్చును, ఈలేహ్యభస్మములు లోహము, కాంతము, రాతినారభస్మము, అయస్సింధూరము, వంగభస్మం, కుంకుమపూవు, గోరోజనం, పచ్చ కర్పూరం, బంగారు, అంబరు, బాదముపప్పు, ప్రత్తిపప్పు, సారపప్పు, పిస్తాపప్పు, అక్రోట్ పప్పు, శీల్ కూజాపప్పు, దోసవిత్తులు గుమ్మడివిత్తులు, నీరుగొబ్బివిత్తులు, ముల్లంగివిత్తులు, ఉత్తరేణివిత్తులు, పిల్లదుగువిత్తులు, సాలామిస్రి, సపేత్ మిస్రి, భోజతాళ మిస్రి, సురంజాణ, ఆవునెయ్యి, కొండతేనె, ఆవుపాలు మొదలగునవి అన్నియును చేరి శాస్త్రప్రకారము స్త్రీలు, పురుషులు సేవించుటకు వీలగునట్లు తయారుచేసి మిక్కిలి స్వల్పధరకు విక్రయించుచున్నాము. ఈ దివ్యౌషధమును 48 రోజులు సేవించునెడల యౌవనమునందు కేవల స్త్రీలోలురై యుండుటచేతను, దేహపటుత్వము సత్తువలేనివారై జీర్ణశక్తిలేక బలముడిగి జ్ఞాపకశక్తిలేక సంభోగవాంఛ బొత్తిగా లేనివారల దుఃఖమునుపోగొట్టి శుక్లమునువృద్ధిపరచి యౌవనవంతులుగ చేయుటయందు ప్రసిద్ధికెక్కినది.

ఈ ఔషధము నపుంసకత్వము, త్వరిత స్ఖలనము, స్వప్నస్ఖలనము, లింగముయొక్క అశక్తతనుపోగొట్టి నరములకు బలమిచ్చును, దేహమునకు తేజస్సు కలిగించును, ఈ లేహ్యభస్మములు ఉష్ణవాయువు, పార్శ్వవాయువు, పైత్యమైకం, నోటనీరూరుట, బసరుబడుట, తలత్రిప్పుట రొమ్మునొప్పి, కాళ్లుచేతులుపోట్లు, దేహకాక, దేహతెలుపు, దగ్గు, ముఖవాతము, బహుమూత్రం కామిల, కాళ్లుచేతులు అశక్తి మొదలైనవి నివర్తించి ధాతువునుగట్టిపరచి సౌఖ్యమును కలుగ చేయును. ఈ ఔషధమును వ్యాధిగల వారే సేవింప వలెనని లేదు, మంచి సౌఖ్యముగలవారు కూడ సేవింపవచ్చును. వీటిచే సంపూర్ణధాతు వృద్ధికలిగి సంభోగ సుఖములను అనుభవించుట యందు చెప్పనలవికాని ఆనందమును పొందించును.

ఈ ఔషధము శుక్లస్రావము, సోమరితనం, మందబుద్ధి, అశక్తి, చిరకాలముగనుండు క్లేశ, నొప్పులు, సుఖసంకటములు నివర్తియై శరీరమునకు బలమును, ఆరోగ్యమును, దీర్ఘాలోచన ఇంద్రియ పుష్టి, వాక్చాతుర్యము, ముఖవర్చస్సు కలిగించును.

ఈ కాలమునందు పురుషులు స్త్రీలు యౌవనకాలములో మితిమీరిన ప్రపంచసుఖములలో మునిగి వ్యాధులవల్ల అనేకమంది సంతానహీనులగుచున్నారు. అట్టివారలు మా లేహ్యభస్మములను సేవించిన చీమువంటి ద్రవమునుబట్టి సమస్తమైన అంటువ్యాధులనుఖండించి సంతానమునుబడసి సంతోషించుచుందురు.

48 రోజులు 1-మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంతభస్మము.
వి. పి. చార్జితో సహా వెల 4-0-0

24 రోజులు ½ మండలమునకువచ్చు అమృత సంజీవిలేహ్యము అయఃకాంత భస్మము
వి. పి. చార్జితో సహా వెల 2-2-0

**విలాసము.—లేహ్యం డిపో, నెం. 44, నంబులైయర్ వీధి, సౌకారుపేట, మదరాసు.**

శ్రీ

# ఆనందబోధిని

సర్వవిషయముల చర్చజేయు మాసపత్రిక.

వినదగు నెవ్వరు సెప్పిన వినినంతనె వేగపడక వివరింపదగున్ ।
కనికల్ల నిజము దెలిసిన మనుజుడెపో నీతిపరుడు ॥

7-MAR 1932

| సంపుటము ౨<br>Vol. 2. | ౧౯౩౨-వ సం॥ ఫిబ్రవరి ౧-వ తేది, మదరాసు.<br>Madras—1st February 1932. | సంచిక ౯<br>No. 9. |
|---|---|---|

## జమీందారీ రైతుల తీరని కడుగండ్లు.

జమీందారీపద్ధతి మన దేశమున యెప్పుడు యేకారణమున, యేవిధమునవచ్చి యున్నను నేడు ఆంధ్రదేశమునగల చాల జమీందారీలందలి పరిస్థితులుమాత్రమెంత మాత్రమును బాగుగ కానుపించుటలేదు. పాలకుడు పాలితులయొక్క క్షేమము నరయవలయును. వారల కవసరమగు సౌకర్యములను యేర్పాటులను గమనించి యొనరింపవలయును. అట్టి పరిస్థితులు లేనిసమయమున పాలకులయెడల పాలితులకు యెంత మాత్రమును భక్తిగౌరవములుండజాలవు. నేడు ఆంధ్రదేశమందలి కొన్ని జమీందారీలందలి ప్రజల యిక్కట్లు ఒకనాటికింకొకనాటికిని విపరీతముగ పెరిగిపోవుచున్నయట్లుగ ఆటనటతరుచు ప్రకటితములగుచున్న వార్తలబట్టి తెలియుచున్నది. అందువలన తమ తమ యిబ్బందులను తొలగించుకొనుటకుగాను ఆయా సంస్థానములందలి రైతులు సంఘములనేర్పరచి సక్రమశాంతయుతమగు ఆందోళనమును సాగించుచున్నారు. ఆ విధమున పాటుపడుచున్న సంఘములలో నెల్లూరునందలి జమీందారీరైతుసంఘ మొక్కటి. ఇట్టిసంఘము లుద్భవించినందులకు జమీందారులు న్యాయముగ సంతసింపవలయును. ఇట్టి సంఘములద్వారా రైతులుగావించెడి విన్నపములను జమీందారులు ఆలించి యేర్పాటులను గావింపవలయును. అట్టివర్తనమును జమీందారులు ప్రదర్శింపగలిగినచో పరిస్థితులన్నియు సక్రమముగనుండగలవు. కాని నేడు జమీం

దారులు రైతుసంఘములయెడ సుముఖులై వర్తించుచుండుటలేదు. అందువలన రైతుల యిబ్బందులు మరింత యెక్కువయగుచున్నవి. నెల్లూరునందలి రైతు సంఘము గావించుకొనిన విన్నపములను సక్రమముగ వెంకటగిరి జమీందారు లాలించి వారియొక్క న్యాయమగు కోర్కెల నెరవేర్చుచో జమీందారీరైతులు మదరాసు రాష్ట్రీయ సంఘసభ్యుల కందరకును విజ్ఞాపనలను గావింపవలసిన అవసరమేల యేర్పడును? వెంకటగిరి జమీందారీరైతులు పడెడి యిబ్బందులు అపారమని రైతుసంఘము మాకార్యాలయమున కంద జేసియుండిన నివేదికబట్టి తెలియుచున్నది. వెంకటగిరి జమీందారులు నీటివసతులను కల్పించుటలేదనియు, పశువులు మేసెడి అవకాశములను చాలవరకు అరికట్టియుండిరనియు, భూమిసిస్తులు విపరీతముగ పెంచివేయబడి యున్నవనియు నివేదికవలన తెలియుచున్నది. నివేదికనుబట్టి వెంకటగిరి జమీందారీరైతుల యిబ్బందులు చెప్ప నలవిగా వనిపించుచున్నది. మదరాసు ప్రభుత్వపు గ్రామములలోని రైతులకుగల హక్కులు అవకాశములను వెంకటగిరి జమీందారులు తమ జాగీరునందుగల రైతులకేల కల్పింపరాదు? అవ్వతీసిన గంధము తాతగుండునకే చాలదన్నట్లు రైతుపండించినపంట శిస్తుచెల్లించుటకే చాలకపోవుచో యింక నారైతు యేవిధమున జీవింపగలడు? అన్నింటికన్నను రైతులయొక్క పశుగణము మేయు బీళ్ళను తగ్గించివైచియు యెక్కువ ఆటంకముల నేర్పాటుచేసియు కసువుపుల్లరిని మాత్రము తగ్గించకుండగనే వసూలుచేయుట యేటిన్యాయము? ప్రజలయొక్కయు అమాయికములగు పశులయొక్కయు శుభము నాశింపవలసిన జమీందారులు వాటిని గమనింపకుండ నుండుట మామూలగుటచే ఎస్టేటుల్యాండు చట్టమును పూర్తిగ మార్చివేయవలయునన్న ఆందోళన బయలుదేరియున్నది. ఈ యాందోళన మెంతయు సమంజసముగ నున్నది. ఇట్టి యాందోళనకు ప్రతి శాసన సభ్యుడును ఆత్మగౌరవముగల ప్రతి నాయకుడును సహాయ మొనరింపవలసి యున్నది.

# మిర్చి-మసాలా—

(ప్రపంచవీక్షణ.)

**విలియర్సు-నిర్బంధప్రవాసము.**—భారతదేశమందు రాజకీయవాతావరణమందశాంతి ప్రబలియున్న యీకాలమున భారతదేశమందలి కొందరు వ్యక్తులును ఇంగ్లాండు నందలి కొన్ని పత్రికలును ఉద్రేకపూరితమగు విషప్రచారముచేయుచుండుట నింద్యము. భారతదేశమున రౌడీలందరును రాజకీయాందోళనమును సాగించు చున్నారుకాన రాజకీయవాదులను రౌడీలకువలెనే శిక్షింపవలసియున్నదని ఒక ఆంగ్లేయుడు వెలిబలికియున్నాడు. కాంగ్రెసునాయకుడగు గాంధీమహాత్మునియు ఆయనముఖ్యులగు అనుచరులను ద్వీపాంతరవాసమున కంపవలయునని యూరపియను సంఘాధ్యక్షుడు విలియర్సు వెలిబలికియున్నాడు. అంతటితో నాగక ఆ విషయమై లండనునందలి ''డెయిలీయెక్స్ప్రెస్'' వంటి పత్రికలకు తంతివార్త లంపియున్నాడు. ఆపత్రికయు విలియర్సుకన్న యెక్కువ దౌర్జన్యభాషణము నుపయోగింపుచు గాంధీమహాత్ముని ద్వీపాంతరమున కంపుటతగదనియు ఆయనను ఉరికంబముల కెక్కించి శిక్షించుటయే అత్యవసరమనియు ఖండితముగ వ్రాసియున్నది. రాజకీయసంచలన ముదయించిన యీ సమయమున యింతటి తీవ్రపు అభిప్రాయములను ప్రచురించి ప్రజలను రెచ్చగొట్టుటయనునది యెంత మాత్రమును తగనిపని. ఇట్టి రౌద్రపూరితవ్యాసములను ప్రచురించుపత్రికలను భారతతీరములకురానియకుండ ఇండియాప్రభుత్వమేల ఆంక్ష వేయరాదు? దేశమున దారుణమగు అభిప్రాయములను వెలిగ్రక్కుచు అశాంతిని ప్రబలింపజేయుచున్న విలియర్సువంటి నాయకులను భారతతీరములనుండి వెడలనంపుట ప్రజాశాంతి కెంతయు అవసరమని మాయభిప్రాయము. ప్రభుత్వమిట్టి రౌద్రపూరితాభిప్రాయములను తుదముట్టింతురుగాక.

**భారతస్త్రీ మాంగల్యము:**—భారతనారి తన చీనిచీనాంబరములనువిడచి మోటునార చీరలధరింపగలదు; నవరత్నఖచితమగు ఆభరణములను విడువమనిన విడువగలదు; కాని తన మాంగల్యమును విడువవలసినదన్నమాత్రము అందులకెంతమాత్రమును సహింపదు. గతవత్సరము శాసనోల్లంఘనోద్యమము సాగుచుండిన దినములందు

ఒకస్త్రీ మాంగల్యమును పోలీసులు బలాత్కారముగ తీసివేయ ప్రయత్నించినటులు వార్తలు ప్రచురితమాయెను. అందుమీద దేశమందంతటను అలజడి ప్రారంభమాయెను. మరల నీమారుకూడ అట్టిదే ఒకసమస్యవచ్చినది. తెలిచేరిగ్రామమునకుచెందిన ప్రభుసతి బంధింపబడి శిక్షింపబడుటయు, ప్రభుసతీమణి నగలనన్నింటిని తీసివేయుటయు మాంగల్యమునుకూడ తీయమనగ అందుకామె అంగీకరింపకపోవుటయు, పోలీసులందుకు పూనుకొనగ ప్రభుసతి యింకొక దేశసేవికచే మాంగల్యమును కంటతడిపెట్టుచు తీయించుటయు జరిగినది. బందిఖానాకంపబడు సమయాన యెట్టివస్తువుగాని లేకుండచేయుట నిబంధనానుసరణ వర్తనమైనను హిందూస్త్రీకింతటిపట్టుదలను కలిగించు యీపనిమాత్రముమానవలసియున్నది. ప్రభుసతికి తిరిగి మాంగల్యమియ్యబడినదని విని పాఠకులు సంతసింపగలరు. మాంగల్యమునుంచుటకు తగిన అవకాశము లేనియెడల వాటిని చట్టములందు కలిగింపవలసియున్నదిగ ప్రభుత్వమును హెచ్చరించుచున్నారము.

<u>ఇర్విన్ గారి పల్లిటీలు</u>:—బ్రిటిషుసంఘములును, వ్యక్తులును స్వదేశసమస్యవచ్చిన సమయములందు న్యాయము నొకమూలకు త్రోసిరాజనుట మామూలు. అట్టి వర్తనమునే ఇర్విన్ ప్రభువు యిటీవల ప్రదర్శించియున్నాడు. ఇర్విన్ ఇండియాలో వైస్రాయిగానున్న దినములందు ఆర్డినెన్సులపాలనమును కొంతవరకు సాగించియున్నాడు. అందువలన నిర్బంధనావిధానమువలన సక్రమశాంతయుత వాతావరణము దేశములో స్థాపింపవీలులేదని అనుభవమువలన తెలిసికొనియున్నాడు. అందువలననే తాను ఇంగ్లాండుకు తిరిగివెళ్లినదినములందు నిర్బంధవిధానమువలన శాంతికన్న అశాంతియే యెక్కువకాగలదని బ్రిటిషు ప్రభుత్వమునకు హెచ్చరించి సమాధానసూత్రమును తెగకుండచూడవలయునని బ్రిటిషునాయకులకు పదేపదే తెలిపియుండెను. అట్టి ఇర్విన్ప్రభువు—దేశీయులప్రోద్బలముచేత ననుకొందుము—నేడు పల్లిటీలుకొట్టియున్నాడు. తానీసమయమున ఇండియాలోనుండినచో నిర్బంధవిధానమునుతప్పక అనుసరించియేయుండెదనని యిటీవల ఉపన్యసించియున్నాడు. దీనినిబట్టి స్వదేశవిషయమున బ్రిటిషువారలు అభిప్రాయముల నెంత సునాయాసముగ మార్చుకొనియెదరో పాఠకులు గ్రహించుకొనగలరు.

**చీనా జపానుయుద్ధము:**—ప్రాచ్యఖండవాసులకు శాంతి చాలవరకు దూరమైనటు లున్నది. గత పదునైదువత్సరములనుండియు ప్రాచ్యఖండమందేదిరో యొక ప్రక్క అశాంతి ప్రబలుచునేయున్నది. చీనాదేశములో అంతఃకలహములు, యుద్ధములు వరుసగ పదివత్సరములు సాగనవి. దేశముయొక్కయు ప్రజలయొక్కయు పరిస్థితులు తల్లక్రిందులై పోయినవి. ఆఫ్ఘనిస్థానములో ఆ మధ్య యెడతెగని తిరుగుబాటులు చెలరేగినవి. కడకెట్టులో ఒకలాగున అవి అంతమైనవి. పాపము, జపానుహస్తములలో చిక్కియున్న కొరియా దేశీయుల మనోవేదనగురించి యింక చెప్ప నవసరమే లేదు. మరల యింతలో మంచూరియా కారణముగ చీనా జపాను దేశములకు యుద్ధము ప్రారంభమైనది. నిన్న మొన్నటివరకును యుద్ధమందు తేలియు మునిగియునుండిన చీనాదేశము అంతరంగవ్యవహారములను చక్కబరచుకొనుచుండగ నింతలో జపాను 'డీ'యనుచు కదనరంగమున దురికినది. చీనారాజ్యముక్రిందనున్న మంచూరియాయందు రైల్వేలు వేయుటతో జపానుహృదయములో అగ్ని లోలోనరగుల నారంభమాయెను. మంచూరియాలో రైలుమార్గము లేర్పడుటతో జపానువ్యాపారము కొంతవరకు ఆదేశమున తగ్గుటనిజము. అందులకుతోడు జపానుదేశీయులయొక్క జనసంఖ్య గత పదునైదువత్సరములలోనను విపరీతముగ పెరిగిపోయియున్నది. ఈ విశేషజనసంఖ్య జీవనముగడపుటకు తగిన ప్రదేశము కావలయును. చేరువనే మంచూరియాకలదు. మంచూరియాలో కొలది సెటిల్మెంటుకలదుగాన అటగల నొక జపానుసైన్యాధ్యక్షుని చీనావారు హతమార్చిరను పుకారుబుట్టించి జపానుసేనలు యుద్ధమునకు డీకొనినవి. చీనాదేశము సత్యమునకై నానాజాతిసమితికి విజ్ఞాపనగావించుకొనియెను. జపాను లక్ష్యముచేయలేదు. అమెరికాయొక్క మధ్యవర్తిత్వము నెంతమాత్రమును అంగీకరింపజాలమని తృణీకారమును వెలిబుచ్చెను. అంతటితో నాగక మంచూరియాయందుగల నానారాజ్య సమష్టిభూవసతి ప్రాంతముల కాలిడనని పైకిచెప్పుచు జపాను ఆయావరణమై పునకుకూడపోయెను. హితబోధచేయవచ్చిన నానాజాతిసమితి సభ్యత్వము తమకవసరము లేదని ప్రకటించెదమనియెను. జపానుసేనలు మంచూరియా నగరములమీద బాంబువర్షములగురిపించియు, నగరములను ధ్వంసముచేసియు వినాశమునకు పూనుకొనియెను. అందులకు తోడు చీనాదేశము నొకరాజ్యముగ

నంగీకరించి జాతిసమితియందు సభ్యత్వమునిచ్చుటేతప్పనియు చీనాప్రభుత్వము దొంగలగుంపని యర్థమిచ్చునట్లు జపాను మాటలాడియున్నది. ఎవ్వరెంత చెప్పినను జపానుప్రభుత్వము మొరటుపట్టును విడువకున్నకారణమున చీనాకోరికమీద అమెరికా, బ్రిటిను దేశములు చీనా దేశమునకు సహాయముచేయునటులున్నది. చీనాతీరములందుగల బ్రిటిషుయుద్ధనౌకలన్నియు ఒకచో జేర్పబడుచున్నవి. అమెరికాదేశమునుండి బ్రహ్మాండమగు యుద్ధనౌకలు మంచూరియాచేరుచున్నవి. ఇప్పటికేనియు జపాను న్యాయమునంగీకరింపనియెడల భయంకరమగు యుద్ధముసాగి అపారమగు జననష్టమునకును ధననష్టమునకును కారణముకాగలదు.

---

# విరహారాధిక.

(స్వర్గీయ బి. టి. కృష్ణమాచార్యులు.)

చ. భువన చతుర్దశార్తిహర! ముగ్ధను నిగ్గతి
సేతువే? మహా
గ్రవనమునన్నిశాచరమృగంబులఁ
జిక్కితి నెట్లుసైఁతునే
నివి యెటఁబుట్టి మెట్టి యిటకేవ్విధి
వచ్చితి! సౌఖ్యమెల్ల వె
న్నవడగఁ గుండయుం బగిలెనాఁ జన
నాదురదృష్ట మయ్యయో!

ఉ. కాలబలంబులేమి సమఁగారియ
వెట్టెదుదైవమా! కనఁగ
జాలవొ? వీనులంబడదొ! నా
మొఱ భూపుడు లేనిరాజ్యముం
బోలె, శిరంబులేని తనువున్నటె
నెంతయు సంపదుండినన్
కాలనె? మత్ప్రియుఁడు మురళీగాన
విలోలునిఁ బాసినన్ గటా!

ఉ. ఏమి యొనర్చి యిక్కటిల
వృత్తముసేతురె? దాళనక్కటా!
నా మొఱ యాలకించి విపినంబును
బాపెడివాఁడు రాఁడె? హా!
మామక హృత్సరోజ దినమండనుఁ
డాపరమేశుఁడే విడం
గామను బెట్టు? లొల్లనని, కాదని
నవ్విధి తప్పనేరికిన్?

ఉ. గుట్టలు, పల్లముల్, ముఱికి
కోనలునై వెఱఁగొందఁజేసి యి
ట్టిట్టనరాని యుక్కయు, సహింపఁ
గరాని రవంబులున్ వడిం
గుట్టెడు కందురీగలును, క్రూర
మృగంబులుఁ, దుమ్మముండ్లతోఁ
జెట్టులుఁ జూడ నాయొడలిఁ జెమ్మట
పుట్టెడి నేమిసేయుదున్.

ఉ. పువ్విలుకాఁడ నీకపటపుంబని
యెంతలు దెచ్చెనయ్య, నా
కివ్వగఁ గూర్చిపెట్టితివె? యెంతటి
సాహసమార! యందఱున్
నవ్వెడిపాఁడియా యొఁగద నన్నని
నన్ బురిలోన నింక వా
క్రువ్వఁగ నేటికిన్నిగులఁ గ్రూరుఁ
డవైతివి వారిజాస్త్రుఁడా!

చ. సరసగుణాలవాలు, జితశాత్రవు
మారసమాను, మానిఁబా
దరసము బంగరంబును పదంబును,
బాసినభాతిఁ బన్నఁగా

సరసంపుఁ బల్కులొల్కు నెఱజాణ
గుసత్యయు సిగ్గులేక పా
మరులగువారికి న్మరుఁడుమాన
విహీనుఁడుగాఁడె చూడఁగన్.

క. అయినను నాతఁడె దానిం
గయికొని చిరసుఖము వడయఁగా వినిమది, ని
ర్భయముగఁ జరింతు దృప్తిఁ;
నియతవిధికి దప్పనెట్లు నీరజనయనా!

తే. గీ. అనుచుఁ జింతించు చంతట నామెజనియె
గృహములోనికి —
— పిదప శ్రీకృష్ణచిత్ర
ఫలక సమ్ముఖంబున నిల్చి పావనమగు
కుసుమహారంబు పటముపై గూర్చి యనియె.

న్వేషణ — రాధ.

శారద శశిచంద్రికలు నాశలను నిండ,
రేయి యర్ధముగడచె రాదాయె నిదుర
కంటకావృత తరుఘోర కాననమున
కారుచీకట్లఁ బడినాథ! కదలిపోతి.

యౌవన జవమ్ముతో నవజీవశక్తి
రక్తనాళాలలో వడిబ్రస్రవించి
పైకి నుబుకుచుగంతుల వైచికొనెడి
తలిని, నిశితశస్త్రముబూని దరలిపోతి,
జీవితాశయమును గెల్చుచేవతోఁడ.

నాగపున్నాగ చంపకనాగులార!
దరహసితమాత్ర గోపికాదర్పహరణ!
సంతతవ్యాజ మంజులాశ్యమ్మువాని
తులసి కౌస్తుభమాలికా తులితదేహు
నీలనీరద ఘనశ్యాము, నిర్వికల్పు
గాంచినారేమొ! దెల్పుడీ కరుణతోఁడ.

ఉ. చక్కని మోమువాఁడు సిత
చారుదుకూలము దాల్చువాడు పెం
పెక్కిన నీలదేహుఁ డురు వేల్పుల
కెల్లప్రభూత్తముండు; నా
నిక్కపులోకమేలు దొరకక్కర
గూర్చెడు కూర్మితండ్రి; తన్
మక్కువ వేఁడువారికిని మిక్కిలి
యీప్సితజాలముల్ నొసం
గక్కటవాని నెచ్చటను గంటిరె
యివ్వనభూమి నేడహో!

సీ. భూరుహపత్రముల్ బూని నిస్స్వరఁ జెందె;
యమునాస్రవంతి భంగములు నుడిగె;
విహఁగసంతానంబు విహరముల్మానెను;
క్రూరసత్త్వంబులు గుహలఁడాసె;
పేదవారిపడుచు పిండారబోసిన
పగిదివెన్నెల దిశల్బరువుచుండె;
భారతాంబకనుల బాష్పముల్ దెరలెనా
హిమకణంబులుతీవగములజాఱె;

తే-గీ. ప్రాణకోటులు ప్రకృతి పార్శ్వమందు
నామె యొడిలోన కునుకుచున్నారు నాథ!
రాధయొక్కతె నీకయి రాగమునను,
శారదవివిక్తయామినీ సమయమందు,
భయమువాసి చరించెడు బాలకృష్ణ!

శా॥ ఓజంబీర ఫలప్రశోభితతరూ!
ఓమాలతీ! ఒరసా
భూజా! నీరజమా! తమాలనగమా!
పున్నాగ! సంపెంగమా!

జాజీ! మల్లె! యశోకరాజ! వకుళా!
చంద్రా! నగాధీశ్వరా!
మార్జారాగ్రణి, విశ్వమోహనకళా
మాధుర్యసంగీతవి
ద్యాజాలుఁ యదునందనుఁ నెచటనో
దాచేరదేలా కటా!

మురళీగాన స్మృతి.—

సీ. ఎచ్చోటసింధువు విచ్చలవిడి బాఱి
విరజవైష్ణవిపేర విడిసియుండు?
ఎచ్చోటవిడువక నిచ్చలు శుకపిక
శారికాగీతాల శ్రావ్యమొప్పు?
ఎచ్చోటమాలతీ మచ్చెకంట్లొండొంటి
బెనఁగొనిదంపతీ ప్రేమఁజూపు?
ఎచ్చోటధీరుని సచ్చిత్తమునువోలె
గూఢంబుగాపొదల్ గుంపుగూడు

తే-గీ. నెచటబాలసమీరముల్ నింపుమీఱ,
నదిజలోర్మికావళిఁగూడి నాట్యమాడు?
నచటె! ప్రత్యక్షమైయుండు ఖచరచరుఁడు,
వేణుగానవిశారద విశ్వమూర్తి.

శా. ఆజాబిల్లి వెలుంగు లాతటిని,
నీలాకాశచంచన్నిశా
రాజార్ధప్రభలోయనఁ మిగుల
ప్రశాంతంబుగఁ నుండగా,
రాజీవంబులు నేత్రముల్ దెఱచి
వారాంగ్నాద్భుతవ్యాజము
లోన్నేజం సల్పుచునున్న వేళ మురళీ
లోలుఁగనఁజాలనే!

చ. అగణితగోసహస్రము ననారతముఁ
భుజమందు కందళిఁ
శిగముడి గేకిపింఛమును చేతిలో
వేణువ జల్ది చిక్కముఁ
జిగిమొలబిళ్లలుఁ గలుగు జిన్నరి
గొల్లలగుంపుగూడిరా
మగువలచిత్తచోరుడు రమాహృ
దయేశు డనారతంబునా
బిగిజనుదంటనీమనను బిట్టరనో
త్తుచునేము జేసెగా.

ఉ. సాంధ్యపరాగమాళలకు జల్లిన
వేళను యామునా ధునీ
మాంద్యముతోడ నున్న నల మాప
టివేళ శిలాగ్రమెక్కి
వింధ్య హిమాలయాద్రులట
ప్రీలిచనుఁ బలె విశ్వగానముఁ
వంద్యుడు జేసెనాడకట బాలలు
వృద్ధులు స్త్రీలుమెచ్చగఁ.

ఉ. ఓనళినాయతాక్ష! వినవో యల
నాడుమదీయ మోహనా
నూనవిలాసముల్ గని యొహోహాయని
పొన్నల సొక్కి సోలి యా
సూనశరాళిబాళిబడి చూర్ణిత
దేహుడవై ననుఁ బ్రభూ
దీనత వేడగాదయనుఁ దీర్చితి
వాంఛల స్వైరభూములఁ,

౪౦. దానిఁ మరువ; కృతఘ్నుఁడ
వనిసార్థకనామధేయుఁ డౌదువు నాథా!
ననుఫలితార్థునుగాఁగ
నొనరింపుదయను యదుకులతనయా! కృష్ణా!

**గీతమాలిక.—**

విశ్వగానంబు వేణువవెల్లి గురియ
ఏను నీవలెఁ బాడ గొంతెత్తి నంత
కంఠము సవరించుచుఁ బాడఁగడఁగు
కటకటా! యేమిసేయు దేమాటరాదు.
ఐన నున్నవి యూహలెన్నొ నఁగాని
చాల రొదచేయుచున్న నిర్ఝరులుమదిని
కళ్లల స్థలములఁ బెనుగండ శిలలఁ
గడువడిం బ్రవహించియు గడకునొక్క
మందుచుండు నెడారిలో గుండఁబోయి
యినునిదాఘదాహంబున నింకిపోవు.
కాని లోలోన సెలయేరు ప్రాకి ప్రాకి
దివ్యదేశమున నొకటి దివికిఁబొంగి
సకల ప్రాణుల కాయిగ సౌఖ్యమొసగు
పంకజాకర మొక్కటై వఱలెనచట
తిరిగి నీవలెఁ బాడ యత్నించుచుండు
తెల్లమొగిళుల తేజీవ తేరులెక్కి
భావనాలోకమున ప్రాల వాంఛతోడఁ
పైకినేగితిఁ గాని నిష్ఫలములయ్యె.
హృదయమున గాఢమౌ లజ్జ యుదయమయ్యె
దుఃఖజలధియు బొంగిపోఁ దోచుచుండె
అంత వీనిదా నెంతో దురంతభార
వహన కోర్వక నో ప్రభూ! పాడుజీవి
క్రుంగిపోవును నెచటికో కూపజలధి;
లోతు తెలియని పాతాళభూతలాన.
రుద్ధమైనట్టి నాకంఠ గృహమునందు
మూర్ఛపోయిన సెలయేటి స్రోతగలదు
మురళిగానప్రియా, చాలు మోక్షమిదియె.

(సశేషము)

# లలితా ప్రసాదులు.

(శ్రీమతి దుర్భా వెంకట రమణమ్మ.)

శివరావుగారు తహసీల్దారు ఉద్యోగముచేసిన అనంతరము ఉద్యోగమునుండి విరమించి భగవద్ధ్యానమందు కాలముగడపుచుండెను. ఆయనకు నలువురుపుత్రులు: హనుమంతరావు, రామచంద్రరావు కృష్ణమూర్తి, నారాయణరావు. ఆయనకు ఇరువురు పుత్రికలుకూడ కలరు. ఒకనాటి సాయంసమయమున పుత్రులందరును యింటనుండగ శివరావుగారు ప్రాణములను వీడిరి.

కుటుంబభారమంతయు పెద్ద కుమారునిమీద పడెను. అతనికివచ్చెడి యేబదిరూప్యముల జీతముతో కుటుంబమును చక్కగ నిర్వహించుచుండెను. అంతియెగాక తానుకష్టపడి వెనుకవేయగలిగిన ఐదువేలధనముతో నొక చక్కని గృహమును కట్టించెను. ఆ క్రొత్తయింటికేగిననాడే హనుమంతరావు తన యిరువురు చెల్లెండ్రకును వివాహముగావించెను.

దినములుగడచెను; కష్టములు ప్రారంభమాయెను. హనుమంతరావు చెల్లెండ్రిరువురకును వైధవ్యముసంప్రాప్తించెను. హనుమంతరావుకు పుత్రికజన్మించెనను సంతసముతో కుటుంబమంతయు హాయిగనున్నసమయమున చెల్లెండ్ర దౌర్భాగ్యము తీరనిదుఃఖము కలిగించెను. ఇంతటితో పాపమా కుటుంబికుని కష్టములంతము కావాయెను. ఇంటగల ముదుసలియవ్వ 'కృష్ణా రామా'యనుచు కాలముచేసెను. అది జరిగిన కొలదిదినములకే కడపటి సోదరుడు గతించెను. దుఃఖభారముచే కృంగిన హనుమంతరావు కడకు మంచముపట్టి తనసోదరుని అనుసరించెను.

దుఃఖమయమైన ఆ కుటుంబ భరమంతయు రామచంద్రరావుమీద పడెను. తనకు వచ్చునది యిరువది రూపాయల వేతనము. ఈ స్వల్పధనముతో విశాఖపట్నమున ఆతడారుమంది కుటుంబమును పోషింపవలయును. కాలప్రవాహమునబడి ఆతడు బహుకష్టమున నీదుచుండెను.

గతించిన హనుమంతరావుగారి భార్య, పుత్రికయగు లలితను అత్యంతగారాబముతో పెంచి పదవయేట వివాహప్రయత్నములను చేయించెను. తన కడనున్ననగలను వివాహమునకుగాను ఖర్చుచేసెను, ఏమిచేసిన నేమిలాభము. వధువునకు పదియేండ్లు, వరునకు ముప్పదియైదువత్సరములు!

వివాహమై మూడేండ్లాయెను. ముక్కుపచ్చలారని ఆముద్దుబాలిక కింతలో వైధవ్యముప్రాప్తించెను, తల్లి కొమరితభావిఅంధకార జీవితమునకు గోలుగోలునయేడ్చెను. అత్తవారు లలిత శరీరముమీది నగలను వొలుచుకొని పుట్టినింటికంపిరి. పాపమా బాలికయేమిచేయగలదు! తల్లి, కొమరిత అత్తవారుచేసిన అన్యాయమును విమర్శించినదిగాని ఆమె విమర్శలన్నియు అరణ్యరోదనమాయెను. లలితకీ ప్రపంచమునగల దొక్కటియే ఆధారము: ఆమెయే తనకై విలపించుతల్లి. కాని ఆమెమాత్ర మారోగ్యముగనున్నదా! భర్తమరణము మరదుల మోసము, కొమరితవైధవ్యము, కొమరిత అత్తవా

రొనరించిన మోసము — యివియన్నియు ఆమె హృదయమును వ్రక్కలొనరించెను. ఆమె కుష్కించికుష్కించి మంచముపట్టి, అనాథపుత్రిక నొంటరిగ దుఃఖమయమగు యీ ప్రపంచమున విడచి భర్తనుచేరబోయెను.

లలిత కేమూలచూచినను దుఃఖముతప్ప వేరేమియు కానరాకుండెను. ఇంట నొక్కకాసేనియు లేదు. తల్లియున్నంతవరకును లలిత అన్నపానీయముల కెట్టిలోపమును లేకుండ జీవించియున్నది. ఇప్పుడామె భావిజీవితమేమికావలయును?

బాలికయైన లలితయొక్క అసహాయతను గమనించిన ఒక ఉదారపురుషుఁడగు రమాకాంతరావు, ఆమెయెడ జాలివహించి ఆమె నోదార్చి స్వగృహమున కొంతకాలముంచి అనంతరము రాజమహేంద్రవరమందలి వీరేశలింగముగారి ఆశ్రమమున జేర్చెను.

లలిత తోడిబాలికలతో ఆడుచుపాడుచు విద్యలనుబడయుచు దినదిన ప్రవర్ధమానయగుచుండెను. ఒకనాడు లలిత ఉద్యానవనమందు గురువుచెంత కూరుచుండి విద్యల నభ్యసించుచుండగ రమాకాంతరావుగారు తన పుత్రునివెంటబెట్టుకొని అక్కడకువచ్చి లలితయొక్క క్షేమములెరింగి ఆశీర్వదించెను. ఆసమయమున లలిత రమాకాంతుని పుత్రుడు కేశవప్రసాదునుచూచి సిగ్గుపడియెను. దానినిగమనించిన వృద్ధులిరువురును సంభాషించుకొని కడకు లలితాప్రసాదులకు వివాహమొనరింప నిశ్చయించి ఆ యువతీయువకుల అనుకులాభిప్రాయములనెరింగి, మరుదినముననే వివాహము జరిపిరి.

---

## ద్వితీయ వత్సర విజయప్రయాణము.

ఆనందబోధిని ఆంధ్రగృహములందలి బాలురు మొదలుకొని వృద్ధులవరకును చదివి ఆనందించుటకు తగిన హంశములతో చిత్రములతో ప్రతి ఆంగ్లమాసారంభమునను వెలువడుచున్నది. ఆ యీ గృహములందలి ప్రతివారును విరామ సమయములయందీ యుత్తమ పత్రికను చదువుచు సంతసించుచున్నారు. నూత్న మార్గముల ననుసరించి సుబోధలనుగావించు యీ ఆనందబోధిని మీయొక్కయు మీ మిత్రులయొక్కయు సహాయమును గోరుచున్నది. పత్రికాభివృద్ధి ఉదారులగు మీమీద నాధారపడియున్నది. వెంటనే చందాదారులై విద్యుక్తధర్మమును నిర్వహింపుడు.

# పాఠకుల ప్రశ్నలు-సంపాదకుని సమాధానములు

'శివభక్తురాలు,'' పలాసా:—నాకేమియు తోచుటలేదు. నా భర్త చనిపోయిన యనంతరము పెద్ద మనుష్యుల ప్రోత్సాహమువలన పంపకములు జరిగినవి. నాటి నుండియు నా బావలు చాల అవస్థలుపెట్టుచున్నారు. పంపకములోకూడ సగము సగముకోసిరి. నా ఐదేండ్లబిడ్డ ప్రాణమున కపాయమువాటిల్లు నేమోయనిపించు చున్నది. ఈ సందర్భమున యేమిచేయను తోచకున్నది.

పంపకములుచేయుట కంగీకరింపకనే మనవారలు అంతయు మ్రింగజూతురు. ఒకవేళ పంపకములు జరిగినచో దానిని తిరిగి లాగికొనుటకు యెంతటి కుయుక్తుల నేనియు పన్నెదరు. ఇట్టి పరిస్థితులందు మీరు మీ బిడ్డను సురక్షితమగు స్థలమున వెంటనే యుంచవలయును. మదరాసునందలి విద్యోదయమునకో కలకత్తాయందలి శాంతి నికేతనమునకో బిడ్డనుపంపినచో యెట్టి అపాయమునుండదు. మీ కిష్టమున్న మీరును ఆప్రాంతములకే వెళ్లియుండు టుత్తమము.

వెంకటరావు; భీమునిపట్నం:—ఈ గ్రామంలో పనులు బొత్తుగాపోయినవి. పాపం కార్మిక కుటుంబాలు చాల యిక్కట్లు పాలగుతున్నవి. ఇక్కడనుండి రంగూను, స్ట్రెయిట్ సెటిల్మెంట్లు వగైరా ప్రదేశాలకుపోవుటకు చాల కుటుంబములవారు సిద్ధమై నన్ను సలహా అడుగుచున్నారు. నాకీవిషయమేమియు తెలియనికారణంచేత మీకు వ్రాశాను.

ఇదివరకు బర్మాదేశములో లక్షా యేబది వేల ఆంధ్రులున్నారు. 'బర్మాదేశము బర్మనులకే' అను ఉద్యమము స్వార్థపరులగు కొందరు విదేశవ్యాపారస్థులచే లేవనెత్తబడియున్నది. అందు మూలమున యిప్పటికప్పుడే కొన్ని వేలమంది ఆంధ్రతమిళ కార్మికులు బర్మానుండి పంపివేయబడిరి. ఇంకను చాల మంది రానున్నారు. ఇంక స్ట్రెయిట్ సెటిల్మెంట్సు మున్నగు ప్రాంతములనుండి ప్రతివారమును తమిళ కార్మికులు వేలకొలదిగ తిరిగి వచ్చుచున్నారు. కనుక యిట్టి పరిస్థితులలో మీ గ్రామమందలి పేదకార్మికులను అనవసరముగ స్టీమరుకు డబ్బుచెల్లించి రంగూనుచేరి అవస్థలు పాలుకావలదని సలహా నొసంగుడు.

''మారుతి,'' పాలకొల్లు:—ప్రక్క గ్రామపు కల్లు సారాయి దుకాణాల కంట్రాక్టు యేటేటా మెత్తేవాణ్ణి. నామిత్రులు అనుకొంటూవుండినట్టుగా విపరీతంగా లాభం

లేదు. అందులోకూడా కక్షిచేసి అన్యాయంచేస్తేనేగాని లాభంలేదు. అందువల్ల యితరులకువలె కాకుండా నాకు కుటుంబపోషణానికి కావలసినంతమాత్రంవచ్చేది అంతేగాక కల్లు సారాయిలుత్రాగి కొంప లార్పుకొంటూవున్న మా తాలూకా నిర్భాగ్యులను వాళ్లకుటుంబాలను చూచి గుండె చెరువై పోయి యింక యీ వ్యాపారంవద్దురా అని వదులుకొన్నాను. అప్పటినుంచి ఆర్జనలేదు. ఉన్నధనమంతా అయిపోతే యింక చేయగలదేమిటని ఆలోచించి మీ సలహాకోసం వ్రాశా,

కల్లుపాటలు వదలినందులకు మునుముందుగ మా యభినందనముల నందజేయనిందు. ప్రస్తుతపు దినములందు కొంత మూలధనముగల మీరు యేదేని వ్యాపారము చేయవచ్చును. పాలకొల్లు బత్తాయిలి నిమ్మకాయ రాలను మదరాసు బొంబాయి మున్నగు నగరములందలి పండ్లవ్యాపారుల కెగుమతి చేయ వచ్చును. మీ నగరమందే స్వదేశీభాండారము నొకదానిని సాగింపుడు. సంతృప్త జీవనులగు మీ కుటుంబమునకు వలయు ధన మందుమూలమున తప్పక రాగలదు. మీ ముందు ప్రయత్నములకు మా యాశీర్వాదములు.

పొడసంహారి.



ఇది శరీరమునయిరుకైన ప్రదేశములగు చంక, గజ్జలు, నడుము, వస్త్రముకట్టెడు నడుముచుట్టును పొత్తికడుపు మొదలగు చోటలలో కొంచె కొంచెముగలిగి దినదినము అధికముగాఅల్లి వ్యాపించి యెడతెగని మిక్కుటమగు తీటనుకలిగించి నిద్రభంగముచేసి ఇట్లనేక కష్టములను కలుగచేయు సాధారణ మేహాపొడ, మేహ కారికపొడ తీటకురుపులు, మొదలగు యితరచర్మ రోగములను ఖండించి మనస్సును రమింపచేయ తగినదియును 3 దినములలో పైచెప్పినవ్యాధులను నివర్తి చేయదగినది. ఒక అవున్సు 0-4-0

పండ్లపొడి.



ఈ చూర్ణములోకొంత యెత్తుకొని ఉదయములో పండ్లుశుద్ధి చేయుచు వచ్చిన దిగువచెప్పిన వ్యాధులను స్వస్థపరచును. నోటి దుర్వాసననుబోగొట్టి, పండ్లనుండి నెత్తురువచ్చుట, చీమువచ్చుట మొదలగు వాటిని నిలిపి యిగురువాచుటను స్వస్థపరచి పండ్లు జిలజిలమనుట మొదలగు సుఖజన్నివలనగలుగు సకల విధ దంతరోగములు యావత్తున్ను ఆశ్చర్యముగ ఖండించి పండ్లకు బహుబలమునుగలుగ జేయును. ఒకటి పంపుటకు వీలుపడదు. 1 డబ్బి 0-2-0.

12 డబ్బిలు 1-4-0 6 డబ్బిలు 0-10-0

ధనలక్ష్మి కంపెని, నెం. 6 వెంకటేశ మొదలివీధి, సౌకార్ పేట్, మ॥దాసు.

# మోసపు వివాహము.

(శ్రీ ఎస్. టి. రావు.)

౧

గిరిరావు హైకోర్టులో బారిష్టర్‌గా పనిచేయడం మొదలుపెట్టి సంవత్సరం దాటింది. తన చాకచక్యమంతా వెల్లివిరియునట్లు పనిచేస్తున్నాడు. గిరి ప్రాక్టీసు ప్రారంభించి సంవత్సరం మాత్రమే అయినా అతనికీర్తి దశదిశలు ప్రాకిపోయింది.

గిరిరావు భార్య హేమసుందరి. గిరి హేమలు బీచిరోడ్డున మేడవొకటి అద్దెకు తీసుకొని ఉంటున్నారు, హేమ, సర్వాంగసుందరి. ఇంగ్లండునుండి వచ్చినతర్వాత మద్రాసులో వున్న ఒక పరిచితుడైన రామకాంతుని సోదరి అయిన హేమతో పరిచయమయింది గిరికి. పిమ్మట వారి వివాహం జరిగింది. గిరిని అన్నివిధములా లోబరచుకుంది హేమ. హేమసుందరి రూపవాహినిలో బడి మునిగి తేలుచున్నాడు గిరి. ఇంటియందు సర్వాధికారం హేమదే.

గిరిరావు ఒకదినమున ఉదయం ఆఫీసుగదిలో కూర్చొని పార్టీలతో ఏదో కేసువిషయమై మాట్లాడుచున్నాడు. ఆసమయాన్ని పోష్టుబంట్రోతు వచ్చి కవరు వకటియిచ్చి వెళ్ళిపోయాడు. గిరి ఆకవరు నిటునటు త్రిప్పి చూచేడు. పై చిరునామా వొక స్త్రీచే వ్రాయబడినటులుంది. ఆతురతతో ఆకవరువిప్పి అందున్నది చదివేడు. అందేమున్నదో కాని వొకసారిగ నిలువునా నీరైపోయేడు గిరి. ముచ్చెమటలు పట్టాయి. ఆ కుర్చీపైన అట్లే సొమ్మసిల్లినట్లు వ్రాలేడు. వకీలుగారి ఆకస్మిక స్థితిచూచి అచ్చటనున్నవారు మెల్ల మెల్లగా జారేరు. కొంతవడికి తెప్పరిల్లి ఆవుత్తరము మరల చదవడానికి ప్రారంభించేడు గిరి. అందిట్లుంది.

ప్రియా,

మిమ్ము ‘ప్రియా’ అని వ్రాయుటకు అర్హురాలను కాకపోయినను ధర్మశాస్త్రరీత్యా సంబోధించుటకు తగినదాననవుటచే అట్లే వ్రాయుచుంటిని. ఈ దీనురాలి నామము మీహృదయమందణుమాత్రమైన జ్ఞాపకముండుటకు నేను నోచకపోయినను, ఈ నిర్భాగ్యపుజీవి మిమ్మెల్లప్పుడు తలంచుచునేయున్నది. పూజించుచునేయున్నది. ప్రేమించుచునే యున్నది. వెనువెంట కనిపెట్టి తిరుగుచునే యున్నది.

కాని నేనొకవిషయము సాహసించి వ్రాయుచున్నందులకు క్షమించెదరని ప్రార్థించుచున్నాను. మీశ్రేయమే నాకు ముఖ్యమైనది గాన, వ్రాయ పూనితిని. అందు నిజానిజములు విమర్శింప గోరుచుంటిని. మీకు త్వరలో గొప్ప ఆపద రానైయున్నది. జాగ్రత్త; మీరేరాత్రి మెలకువగ యుండి మీగృహమున జరుగు వింతను గ్రహింప గలందులకు కోరుచున్నాను. హేమను నమ్మవలదు. హేమ మాయావి. ఘోరరాక్షసి. జాగ్రత్త. హేమను నమ్మవలదని మరొకసారి హెచ్చరించుచుంటిని.

ఇట్లు:

ఒక దీనురాలు.

గిరిరావు హృదయంలో ఆందోళన హెచ్చిపోయినది. ఈ కవరు వ్రాసినయువతి ఎదురుగ

నున్న నమలకుండ మ్రింగివేద్దా మన్నంత కోపం కూడా వచ్చింది. ప్రణయిని యగు హేమను ముగ్ధ యగు హేమను ప్రేమమూర్తి యగు హేమను తననే దైవముగ జూచు హేమను నమ్మవలదని హెచ్చరించుటా? ఎంతసాహసము! గిరి కుర్చీపై నటులే వ్రాలేడు. ఈ జాబువిషయమై ఆలోచనలు అంతులేకుండా దొర్లిపోతున్నాయి గిరి హృదయంలో. తనయందెపుడైన హేమ ద్రోహము తలబెట్టునా? కల్ల. ఈవుత్తరం జూపించి హేమను అడిగివైచుటన తలచాడు గిరి. కాని దీనియథార్థ మరసిన కాని తొందరపడకూడదని అంతరాత్మ బోధించినటులయింది ఏది ఏలాగైనను దీనినిజం కనిపెట్టితే యుత్తమమని తలంచి రాత్రికై నిరీక్షించుచున్నాడు గిరి.

౨

ఆదినమంతయు గిరి ఏలాగో గడిపేశాడు. భర్తయందీవింతమార్పు హేమకు కొంచెం చలనం కలుగజేసింది. స్నానంచేసి ఏలాగో నాలుగు మెతుకులు నోట్లోవైచుకోడానికి భోజనశాలకు వెళ్ళేడు గిరి. గిరిని ఏవిధముచేతనయిన మాటలాడించుటకు హేమ చేసిన ప్రయత్నాలన్నీ నిష్ఫలం అయిపోయాయి. హేమ ఏదో కొంప మునిగిందను కొని ఛటాలున మేడపైకెగి పసుపుపచ్చని కాశీ పట్టుచీరను ధరించి, గులాబీరంగు ముఖమల్ రవిక దొడుగుకొని, చక్కగా సింగారించుకొని భర్త కెదురుగా రతీదేవిలా చక్కావచ్చింది. కాని అప్పటికి గిరి ఏమీ పల్కరించలేదు. హేమ కేమీ భర్తనీతి అర్థముకాలేదు. గిరి కేమైన అస్వస్థతగా ఉందేమో అనుకొంది హేమ.

"ఏమండి అలా వున్నారు?" అంది హేమ చిట్ట చివరికి.

"ఏం?"

"అది కాదు. అలావున్నారేమని అడుగుచున్నాను."

"నీ వెందు కిలావున్నావు?"

"నేనెలాగున్నాను. ఓహో! అదా మీకొరకే" అని గిరి భుజములు తన మృదుహస్తాలతో పట్టుకొని గిరి వక్షముపై శిరము వాల్చి కన్నీటిని విడువ ప్రారంభించింది హేమ.

ఒకమారుగా మనస్సు కరగిపోయింది గిరికి. ఇంతవరకు హేమ తన కిచ్చుచున్న సౌఖ్యము తలపుకు వచ్చింది. హేమను గట్టిగా అదిమి ముద్దెట్టుకున్నాడు. మరల ఉత్తరము జ్ఞాపకమునకు వచ్చింది గిరికి. ఛటాలున హేమను వదలి దూరముగ నిలువబడ్డాడు. హేమను జూచినకొలది గిరికి అనుమానం వృద్ధి అవుతోంది. ప్రొద్దుననే లేఖ వచ్చుట. దానికితోడు ఎన్నడు లేని భోజన సమయాన్ని హేమ సింగారించుకొనివచ్చుట. హేమ వైపు తీక్ష్ణదృష్టులు పరపించాడు. హేమ తన కాలి బొటనవ్రేలితో నేలపై వ్రాయుచు నట్లే నిలుచుండిపోయింది. చివరకు కోర్టుకు వెళ్ళిపోయాడు గిరి మాటలాడకుండా.

౩

రాత్రిభోజన మయినపిమ్మట సిగరెట్టు కాల్చుకొంటూ మేడమీద పడుకున్నాడు గిరి. హేమ కూడ తినినవెంటనే వంటయిల్లు సవరించి వంటలక్క వెళ్ళిపోయింది. నౌఖర్లు ఎవరియిండ్లకు వారు పనులను చక్కబెట్టుకొని వెళ్ళిపోయారు. ఒకనౌఖరు వెంకడుమాత్రం క్రిందయింటికి కాపలాగాపండుకున్నాడు. ఇంటితలుపులన్నియు సరిగా వేసియున్నవో లేవో చూచి మేడమీదకు వచ్చింది హేమ. భర్త దీర్ఘనిద్రలో వున్నాడు; తట్టిలేపింది. కాని గిరి లేవలేదు. దీనికంతకు కారణం గ్రహించలేక తనుకూడా పడుకొంది ఆలోచించుకొంటూ. భర్త నిజముగా నిద్రపోతున్నాడనుకుంది హేమ. కాని వకకంటితో నంతయు కనిపెట్టి చూస్తూనే ఉన్నాడు అతడు.

రాత్రి వొంటిగంటయింది. ప్రకృతి అతినిశ్చలముగ నిశ్శబ్దత వహించింది. సముద్రపుహోరుతప్ప ఇంకొకశబ్దము వినిపించడంలేదు. అట్టిసమయాన్ని "టిక్ టిక్" మని మూడుమారులు తలుపుపై మీటించినట్లయింది. హేమ తనప్రక్కపై నిటు నటు నొకమారు దొర్లింది. కన్నులు విప్పి చూచింది. భర్త హాయిగా గుండెపై చేయివైచుకొని గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. హేమ ప్రక్కమీదనుండి లేచి భర్తముఖముపై ముఖముపెట్టి చూచింది. ధ్వనికాకుండా మునివ్రేళ్ళపై నడచి గదియావలకు వెళ్ళి మరల వొకమారు తొంగిచూచి దొడ్డిలోనికివెళ్ళి తలుపుగొళ్ళెం తీసింది. ఆ పాదమస్తకం నల్లనిగుడ్డ కప్పుకొనిన ఒక వ్యక్తి లోనికి వచ్చింది. దొడ్డితలుపు దగ్గరగవైచి మేడక్రింది వసారాగదిలోనికి వెళ్లేరు హేమయు ఆ నూతన వ్యక్తియు.

హేమ మేడదిగినవెంటనే అంతయు నొక కంట కనిపెట్టి చూస్తున్నాడు గిరి. మేడ కిటికీలోనుంచి హేమ తలుపుతీయడం ఒకవ్యక్తి లోనికి రావడం మొదలైనవి ప్రత్యక్షంగా చూసేడు. ఆ పాదమస్తకం అగ్నిహోత్రంలా మండిపోతోంది గిరికి. క్రిందకి వెడలి వారిద్దరిని నొకవ్రేటున చంపేద్దామనుకున్నాడు. ఇంతవరకు హేమ తనయందు చూపించిన ప్రేమ మాయాజాలంలాగు తోచింది. హేమ తనపాలిటి మృత్యువై పోయింది. హేమ నొక ఘడియయైన నింటియం దుండనీయకూడదనుకున్నాడు గిరి. మరల నేమాలోచించెనో కాని యీరాత్రియే తొందరపడక మరునాటిరాత్రి ఇద్దరి [illegible]డ పట్టుకొని తగిన శాస్తి చేయించెదనని తలచి మరల పడుకొన్నాడు. కాని నిద్రాదేవి వాని నావహించునా? వ్రేళ్ళతో నాటుకొనిన ప్రేమబంధము నొక్కమారుగ త్రెంపుటకు వీలగునా? మంచముమీద పడినట్లే దొర్లాడుచున్నాడు. ఇప్పటి కాతని ప్రథమభార్యమాట జ్ఞాపకమొచ్చింది. "అయ్యో! కమలా! నీవేయున్న నాకింత ముప్పు వచ్చియుండునా!" అని విలపించాడు. ఏం లాభం?

గిరి అత్తవారి దొక పల్లెటూరు. భార్య సౌందర్యవతే అని విన్నాడు. కాని పీముచదువు చదువుటచే పల్లెటూరుభార్య పనికివచ్చిందికాదు. తన అత్తమామలు గతించగా, కమల దిక్కులేక, బికారి అయి తనయింటియం దొకదానినిగనైన అనుగ్రహించవలసినదిగా కోరినప్పటి యా కమల దీనత్వం కన్నులకు కట్టుతోంది గిరికి. కన్నుమూసినంత కమలరూపం ప్రత్యక్షంగా కనబడుతోంది. ఆ దీనత్వమే ఇప్పు డాతనిహృదయాన్ని నమలివేస్తోంది. అట్టిభార్యా లోపం ఇప్పుడు కనిపించింది గిరికి. ఆ కమలే ఇపుడు కనపడిన మ్రొక్కి తీసుకవచ్చుటకు తలచాడు. పాపం ఆకమల ఇపు డెచ్చటుంది?

తెల్లవారింది. హేమ కంటబడినపుడెల్ల మ్రింగివైచునంత కోపంవస్తూన్నా, ఎట్లో వెలిపరచకుండా అణగద్రొక్కి కాలం గడిపేశాడు గిరి దినమంతా.

సాయంకాలమైనది. 'నీవింతకాలం ఎందుకు గుర్తెరుగకుండా సంచరించావు' అని కోపారుణ నేత్రుడై దినకరు డస్తమించాడు. 'ఇకముందు నీగృహమంతయు నిట్లే అంధకారబంధురమై పోవుచున్నది సుమా' అనునటుల జగత్తంతట నంధకార మావరించింది.

ఎప్పటియట్లు గిరి భోజనంచేసి మేడమీద పడుకున్నాడు. ఆదినమంతయు గిరి మామూలుగానే ఉండడంచేత గతదినం గిరి కేదో శరీరాస్వస్థత తప్ప ఇంకొకటికాదనుకొంది హేమ. అర్ధరాత్రయింది. ప్రకృతికాంత శాంతచిత్తయై తన ముద్దుబిడ్డల జోగొట్టుచు గాఢ నిద్రాపరవశుల జేయుచున్నది.

మరల అదేసమయాన్ని దొడ్డితలుపుపైన 'టిక్ టిక్' అని చప్పుడయింది. మామూలుగా హేమ లేచి భర్త మెలకువగ యున్నాడేమో యని చూచి గది దాటి దొడ్డిలోనికి వెళ్ళి తలుపుతీసింది. మరల నల్లటి ముసుగు ధరించిన వొకవ్యక్తి ఆమె వెను వెంటనే వచ్చింది. వారిద్దరు మేడక్రింది వసారా గదిలోనికి వెడలి తలుపుదగ్గరగ వైచుకున్నారు. అంతయు పైనుండి చూస్తోన్న గిరి వొక్కవుడా యింపుమీద క్రిందకువచ్చి పడ్డాడు. తలుపు రంధ్రంలోనుంచి లోపలకు చూసేడు. ఏమి చూచెనో కాని కళ్ళు గిర్రున తిరిగాయి. తానచ్చటనిలుచో లేకపోయేడు. ఆగదికి గొళ్ళెం తగిలించేశేడు. గిరి చప్పుడుకాకుండా క్రింద పండుకొనియున్న వెంకడిని లేపి స్టేషనుకు వెళ్ళి నలుగురు పోలీసు భటులను తీసుకరమ్మని పంపేడు గిరి.

పోలీసులు వచ్చినవేళకే హేమయు ఆవ్యక్తియు, విడిపోవువేళ అయింది. అగది గొళ్ళెము తీసిరి. పోలీసులు సిద్ధముగా యుండేసరికి వారును గుమ్మం వద్దకు వచ్చారు. ఛటాలున తలుపు తెరిచారు పోలీసులు! హేమయు, ఆవ్యక్తియు నొకమారుగా నిర్ఘాంతపోయారు. లోనున్నవారి కేమీ అవకాశం లేకపోవుటచే భటులు సునాయాసంగా బేడీలు తగిల్చి వారిని స్టేషనుకు తీసుకవెళ్ళి పోయారు.

౪

ఈ రోజుననే హేమయొక్కయు, ఆవ్యక్తి యొక్కయు కేసు తీర్పు చెప్పడం. ఆ నూతనవ్యక్తి ఎవరో కాదు. తన చెల్లెలు అని చెప్పి గిరి కిచ్చి హేమను వివాహంచేసిన రామకాంతుడే. కేసు తీర్పులో హేమ రామకాంతుని చెల్లెలుకాక భార్య అని తేలింది. వారి నిజ నామధేయములు గోపీదాస్ దుర్గాబాయిలు అనికూడా తేలింది. వారు పట్టుపడినపుడే వారిమీద నున్న కొన్ని పాతవారంట్లుకూడ పైకి వచ్చాయి. కేసులో వారు జేసిన దేమీ లేక పొట్టకూటికై ఇట్టిఎత్తులు అనేకచోట్ల ఎత్తి అనేకుల వంచించితిమనికూడా వప్పుకున్నారు. ఆఖరుకు న్యాయాధిపతివా రిద్దరికి తగినశిక్ష విధించాడు.

గిరి ఇంటికివచ్చుటయే తడవుగ పోష్టుబంట్రోతు వచ్చి మరల వొక కవరుయిచ్చి వెళ్ళిపోయాడు. దానిపై మద్రాసు ముద్రయే యున్నది. చరచర విప్పి చదివాడు. జనరల్ ఆసుపత్రిలో నొక యువతి మరణావస్థలో నున్నదనియు, ఆ యువతి తన నొకమారుచూడ గోరుచున్నదనియు హాస్పిటల్ అసిస్టెంటుచే వ్రాయబడియుంది.

వెంటనే బండి కట్టించుకొని హాస్పిటల్‌కు వెళ్ళేడు గిరి. బండి ఆగినది. గుండె దడదడ కొట్టుకోవడం ప్రారంభించింది. లోపలికి వెళ్ళి ఆయుత్తరం వ్రాసిన యువతి గదినెంబరు జూపి ఆగది ఎచటనో తెలుసుకొని అచ్చటకు వెళ్లేడు గుమ్మంలోంచే లోపలికి చూసేడు. లోపల వొకయువతి మరణబాధ పడుతోంది. ఆమె మంచంవద్దకు వెళ్లేడు. ఆమె ఆతని ముఖంవైపు చూచింది. కనుకొనలనుండి బాష్పములు ధార కట్టి కారుతున్నాయి. ఆమె పాలిపోయిన నును చెక్కిళ్ళమీదనుంచి గిరిని దగ్గరగ రమ్మని సంజ్ఞ చేసింది. మాట నీరసంగా వొస్తోంది.

రోగి ‘‘నే నెవరినో తెలియునా? గిరి నిదానించిచూచి ‘‘ఎచ్చటనో చూచినట్లుంది కాని సరిగా జ్ఞాపకము వచ్చుటలేదు’’ అన్నాడు గిరి వణకుచూ.


‘‘మీ పూర్వపుభార్య నగు కమలను నేనే. నా తలిదండ్రులు గతింపగా అట్లు మీచే తిరస్కృతనై, దిక్కుమాలినదాననై తిరిపమెత్తి జీవించుచు, ఎన్నటికైనా మీకు దయగలిగి పరిగ్రహింతురేమోయని ఇంతవరకు జీవించియుంటిని. కాని నాకు తీరని వ్యాధి యొకటి సంభవించినది. నే

ంక బ్రతుకను. ఇదివరలో మీ భార్యవిషయమై వ్రాసినదానను నేనే. చాలసారులు మీ గృహము కు ముష్టికై వచ్చుచుండెడిదానను. కాని మీ ార్య ఎవనితోనో కాని ఒకటిరెండు పర్యాయ ములు పరిహాసము లాడుచుండుట నేనుకనిపెట్టితిని. రొకదినమున మీ ద్రవ్యాపహరణంగూర్చి మీకు ానిచేయుటనుగూర్చి సంభాషించుటకూడ వింటిని. నే నది విని సహించలేక మీకు వ్రాసితిని. నేను ాలపాపాత్ముగాలను; అదృష్టహీనను. నేనింక మాట్లాడలేను. ఆయాసం మెండైపోతుంది. నా యీ ఆఖరుదశలో మీదర్శన భాగ్యంకొరకు ప్రాయించితిని. నాతప్పులను మ...న్నిం...చు ... ఆమె గొంతుక సడలిపోయింది.

గిరి వొక్కమారుగా ఆమెపైబడి అనేకవిధ ముల విలపించాడు. తనను క్షమించమని ప్రాధేయ పడినాడు. కాని ఏమిలాభం? ఆమె ప్రాణవాయు వు ఎగిరిపోయింది. భార్యావియోగం సహించ లేక ఆమెమీద పడి "కమలా! నాకమలా! అంటూ పడిపోయేడు గిరి. వారిద్దరి ఆత్మలుపైన కలసుకొన్నాయి.


# పిచ్చినమ్మకాలు.

## పళనిపిచ్చి.



పళనిలో సుబ్రహ్మణ్యస్వామి ఆలయం. భక్తులు కొందరు వొళ్ళంతా ముండ్లు, శూలాలు గ్రుచ్చుకొని చిన్నరథాలు లాగుతారు పర్వదినాలలో.

## తిరుపతిపిచ్చి.



తిరుపతిమొక్కులు అనేకరకాలు. కొందరు తలవెంట్రుకలు యిస్తారు. కొందరు గుండుచేయించుకుని నామాలు ధరించి వీధులవెంట పొర్లుతూ వెళ్తారు.



# గాంధి గీత

## చావంటే భయ మెందుకు?

—(o)—

(గాంధీమహాత్ముడు.)

వివిధరకముల స్వరాజ్యవిధానములయొక్క పూర్తివర్ణనలను నేను సేకరిస్తూ వున్నాను వీటిలో చావు అంటే భయపడగూడ దనేది ఒకవిధానము. మృత్యువు అంటే భయపడేటటువంటిజాతి స్వరాజ్యమును పొంద లేదు. ఒక వేళ పొందినప్పటికీ దానిని నిలుపుకొన లేదు.

ఆంగ్లేయులు తమ జీవితాలను అరచేతిలో పెట్టుకొనివుంటారు. అరబ్బీలు, పఠానులు మృత్యువు అంటే మానవులకు సంభవించే సాధారణమైన బాధలలో ఒక దానివలె తలుస్తారు. ఒక బంధువు చనిపోతే వారు ఏడవరు. బోయరుస్త్రీలు చావంటే భయపడడమే యెఱుగరు. బోయరుయుద్ధంలో యువకులు యుద్ధరంగాన్ని మరణించడమువల్ల వేలకొలది బోయరుయువతులు వితంతువు లయారు; అందుకు వాళ్ళేమిన్నీ లక్ష్యం చెయ్యనే లేదు. 'కొడుకో భర్తయో చనిపోయాడంటే అదొక లెక్క చెయ్యవలసిన విషయం గాదు; దేశముయొక్క గౌరవము నిలువబడితే అంతే చాలు' అని వాళ్ళుచూచేవారు. దేశము బానిసత్వంలో చిక్కాక యింక భర్తకు మాత్రం యేమిప్రయోజన ముంది? కుమారుణ్ణి బానిసగా పెంచుతూవుంటే దాని కన్నా అతని మృతకళేబరాన్ని అందుకుని సమాధిచేసి అతని కీర్తిని చిరకాలం జ్ఞాపకపథాన్ని వుంచుకోవడం యెంతో శ్రేష్ఠం. ఆవిధంగా సత్యమును గ్రహించి బోయరుస్త్రీలు హృదయపూర్వకంగా తమ పుత్రులను భర్తలను మృత్యుదేవతకు సమర్పించారు.

నేను పేర్కొనిన పైప్రజలు యితరులను చంపి తాము చంపబడేవాళ్ళు. కాని ఒకళ్ళను చంపకుండా తామే చావడానికి సిద్ధమయ్యేవాళ్ళమాట యేమిటి? అటు వంటివాళ్ళు ప్రపంచమంతటియొక్క మన్ననలకూ పాత్రమౌతారు. అటువంటివాళ్ళే పురుషోత్తములు.

ఇంగ్లీషువాళ్ళు జర్మనీవాళ్ళు ఒకళ్ళతో వొకళ్ళు పోరాడారు. వాళ్ళలో ఒకళ్ళని వొకళ్ళు చంపారు; చచ్చారు. ఇందుకు ఫలితంగా వాళ్ళయొక్క విరోధాలు పెచ్చుపెరిగినవి; అటుమీాదట బయల్దేరిన అశాంతికి అంతమే లేదు.

మనం మనలో పెంపొందించుకొంటూవున్న నిర్భయత్వము చాలా ఉన్నతమై పవిత్రవంతమైంది. అందువల్ల మనం యీ ప్రయత్నంలో త్వరలోనవే గెలుపొందుతాం.

మనం స్వరాజ్యం సంపాదించేసరికి మనలో చాలామంది మృత్యుభయాన్ని విడచినవాళ్ళుంటారు. మృత్యుభయాన్ని విడవకపోతే మనకు స్వరాజ్యమే వచ్చివుండదు.

యువకులుగాని, బాలురుగాని, వృద్ధులుగాని చనిపోతే మనం యెందుకు అశాంతికి లోనై తత్తరపడడం? ప్రతిక్షణమూ ప్రపంచంలో యెవరో వొకరు పుడుతూవుండడము యెవరో వొకరు చనిపోతూవుండడము మామూలు. బిడ్డపుట్టితే సంతోషపడడము, ఒకరు చనిపోతే విలపించడము అనే యీ పిచ్చను-వ్యామోహాన్ని, మనం గుర్తించాలి. ఆత్మతత్వమును నమ్మే మనము (ఈ తత్వమును నమ్మని హిందువు, మహమ్మదీయుడు, పారశీకుడు లేడని చెప్పాలి) ఆత్మకు చావులేదనే విషయం జ్ఞాపకముంచుకోవాలి. బ్రతికియున్న వాళ్ళయొక్క, చనిపోయినవాళ్ళయొక్క ఆత్మలన్నీ వొక్కటే. మార్పులేనటువంటి చావుపుట్టుకలు యెడతెరిపిలేకుండా క్రమంగా అనంతముగా సాగుతూనే వున్నాయి. మనం సంతోషపడడానికిగాని దుఃఖపడడానికిగాని అందులో యేమిన్నీలేదు. మన బంధుత్వాన్ని ఒక్క మనదేశంతోనే సరిపుచ్చిచూచుకొంటూ పుట్టినవాళ్ళందరికీ జన్మదినోత్సవాలను మనయింటిలో పుట్టినవాళ్ళకు చేసినట్టుగా చేసి సంతోషపడుతూ వుండాలన్నా, దేశములో చనిపోయిన వాళ్ళందరకూ ఏడుస్తూ విచారిస్తూ వుండాలన్నా అది మనకు సాధ్యమవుతుందా? మన దేశంలో చనిపోయే ప్రతివాళ్ళకోసం మనం యేడ్వాలంటే మన కంటితడి ఒక్కనాడన్నా ఆరదు. మృత్యుభయాన్ని పోగొట్టుకొనడంలో మనకీవిధమగు అభిప్రాయాలు సాయపడాలి.

భారతభూమి వేదాంతులకు నిలయమని యితర దేశీయులు అంటారు. వాళ్ళ అభిప్రాయం సరియైనది కాదని మనం ఒక్కమారుకూడా సవరించివుండలేదు. అటు

వంటి సమయంలో చావంటే మనం భయపడేటంత యెక్కువగా భయపడేజాతి యింకొకటిలేదు. అందులోను మన దేశంలోనే యీ విషయమై హిందువులంత యెక్కువ నిస్సహాయతను ప్రదర్శించే తెగ యింకొకటి లేదు. ఒకడు పుట్టాడనడం తోనే మనం సంతోషతరంగాలలో వోలలాడుతూవుంటాం; యింక ఒకవ్యక్తి చని పోతే యిరుగుపొరుగువాళ్ళకు నిద్రపట్టకుండా చేసే విధాన్ని బిగ్గరగా యేడుస్తాం. మనం స్వరాజ్యం సంపాదించాలంటే—సంపాదించిన స్వరాజ్యాన్ని ఒక ఉత్తమమైన దానిగా—ఆదర్శప్రాయంగా చెయ్యాలంటే మనం అర్థంలేని యీ భయాన్ని పారద్రోలాలి.

ఇంక మృత్యువంటేనే భయపడని వానికి బందిఖానాకు వెళ్ళడము వొక లెక్కా! జమా! మనకు స్వరాజ్యం రావడము ఆలస్యమయిందంటే మనము యీ మృత్యుభయాన్ని యింకా దూరం చేసుకొన లేకపోవడమే కారణమని పాఠకుడు గ్రహించాలసివుంటుంది.

ఒకనాటి కింకొకనాటికి అమాయకులు మృత్యువు నాహ్వానించడానికి యెక్కువగాని వచ్చేకొద్దీ వాళ్ళత్యాగమే యితరుల సౌఖ్యానికి కారణముకాగల ఒక మహత్తర శక్తి అవుతుంది. భయంలేనిత్యాగం బాధను చాలా తగ్గిస్తుంది. బాధను సంతోషంగా అనుభవించడానికి పూనుకుంటే ఆ బాధానుభవమే సంతోషసాధనం అవుతుంది. బాధ అంటే భయపడి పారిపోయేవాడు బాధనుండి తప్పించుకొనలేక పోవడమేగాక నిజమైన బాధవచ్చేసరికే అతడు సగం చచ్చివుంటాడు కాని యెటువంటి కష్టాన్నైనా యెదుర్కొనడానికి సిద్ధంగా వున్నవాడు బాధనుండి తప్పించుకోగలుగుతాడు. అటువంటి సమయాలలో అతిసంతోషస్వాంతం నివారకప్రక్రియలాగు పనిచేస్తుంది.

—(నవజీవన పత్రిక.)

# ప్రేమ—వివాహసమస్య

(ఒక యువతివ్రాసిన దైనిక గ్రంథభాగము.)

"ప్రేమమూర్తి సంగతి అంతా పూర్తిగా చెప్పవూ!" అని అడిగాను.

నాహస్తాన్ని అతడు మెల్లిగా వొత్తాడు. నేను నోటికివచ్చిన తిట్లన్నింటినీ కురిపిస్తానని అతను అనుకున్నాడు. నా మెత్తదనము అతనిని ఆకర్షించింది. కాని ఆసమయాన్ని నన్నుగాని నా భావాలనుకాని అతడు అంగీకరించలేదు.

"ప్రేయసీ, నీకు అంతా చెపుతాను" వొక్క చిన్నసంగతిఅన్నాసరే దాచకుండా నీకు తెలియజేస్తాను" అని నాప్రేమమూర్తి అన్నాడు. తరవాత ఆచరిత్ర అంతా చెప్పడము మొదలుబెట్టాడు.

మా యిద్దరి ప్రేమచుట్టున్నూ నేను నిర్మించుకొన్న అప్రహరీ గోడవొక్కొక్క విషయాన్ని వింటూ ముక్కముక్కల క్రిందవిరిగి నేలకు పడిపోతూవున్నదన్న విషయాన్ని గ్రహించనన్నా గ్రహించకుండా నాప్రేమమూర్తి సన్నని కంఠంతో చెప్పడము మొదలుపెట్టాడు.

అతన్ని దైవముగా తలచినాను. కాని నా అభిప్రాయం పొరపాటు. కాని అతను అందరి మానవులకు మల్లే నేవున్నాడు. యేమీ విశేషము లేదు. మాచుట్టుప్రక్కల నున్నవారంతా యెలాగు జీవిస్తూవున్నారో అలానే యీయనకూడా జీవిస్తూవున్నాడు. కాని నాయొక్క సంతోషాన్ని చిదిమివెయ్యానికి... యీ కొంచమన్నా సరే....

అతడు చెప్పినదానినంతా నేను యిక్కడ వ్రాయను. ఆ పాడు వ్యవహారాన్నంతా వ్రాసి చూచుకొన్నప్పుడల్లా ఉద్రేకం కలిగించుకోవడం నాకు యిష్టములేదు.

నా ప్రేమమూర్తికూడా అందరికివలెనే సామాన్యమైన జీవితాన్నే గడపుతున్నాడు. నిశ్చలమైనటువంటి పునాదులమీద నిర్మింపబడనటువంటి సామాన్యమైనటువంటి సాధారణ జీవితోద్రేకాలకు నాప్రేమమూర్తికూడా లోనయాడు. మానవుని జీవితములో ఉన్నటువంటి ఉత్కృష్టాంశాన్ని పూర్తిగా ధ్వంసచేసేటటువంటి వర్తనకు నా ప్రేమమూర్తికూడా కొంతకాలం యెరఅయి వున్నాడన్నమాట. తనకు వశ్యమయ్యేటటువంటి వ్యక్తి తనవద్ద పవిత్రవర్తనాన్ని వాంఛించుతుందని అతడు వొక్కసారికూడా తలవలేదు. అంతేగాదు, దారిలో కనుపించిన ఆస్త్రీకి అంతరంగిక మిత్రుడైయున్న యితడు తానట్లు వర్తించడము త్యాగంచెయ్యడముగా భావిస్తూవున్నాడు. ఇంక గత జీవితంలో తాను దారితప్పి సంచరించినదంతా ఆరోగ్యాన్ని కాపాడుకోనడానికేనట! జీవన సౌఖ్యానికేకాక ఆరోగ్యానికికూడా యీ మైత్రి అవసరమని వైద్యులు నిర్ణయించారు!........ అదీగాక అందరు యిదేపద్ధతిని అనుసరిస్తూవున్నారు. ఇతనుమాత్రం యెందుకు వేరుపద్ధతిని వర్తించాలి. ఔను అతనిదృష్టిలో తన వర్తన సక్రమంగా నేవుంది...... కాని యిటువంటి మానవుడు నాప్రక్క నడవడానికి నామనస్సు వొప్పుతుందా? నైతికపథము న్యాయమని అంగీకరిస్తుందా? ఇతనికి అర్హతవుందా అని తలవడముకంటే అర్థరహితమైనపని యింకొకటివుండదని నా యభి

ప్రాయం......ఆహా! అతను చెప్పినదానినంతా యెలాగు శ్రద్ధాభక్తులతో అనుమానం అనేది లేకుండా వింటూవచ్చాను! నామీద బియ్యపు గింజంతజాలి అన్నా అతనికి లేకపోయిందికదా!

నేను నాలో నేనే కుమిలిపోతూ చాలా దుఃఖిస్తూ నిముషాలు గడపుతున్నాను. కాని విష పూరితమైనటువంటి భయంకరసర్పాలు నాహృదయంచుట్టూ చుట్టుకొని నన్ను బంధించివేస్తూ భూమికి నన్ను అణచిపెట్టి వుంచుతున్నాయి.

ఆకథ అంతా చెప్పుతూ యువతియొక్క లేత హృదయానికి యిటువంటివిషయం వినడమంటే కొంత విచారానికి కారణమవుతుందికాని అటువంటిదానికి యెడమివ్వకూడదనీ, లోపాలు వున్నప్పుడు మన్నించినట్లుగా వూరుకోవాలి అని యిందుకు తగినవర్తనలేకపోతే నేను నేర్చుకోవాలి అని అన్నాడు...

నాకు ఆశ్చర్యంవేసింది, కాని ఆ ఉద్రేకాన్ని అణచివేయ్యానికని నా పెదవిని కొరుక్కున్నాను.

మేము యెవరియిండ్లకు వాళ్లము పోవడానికి సిద్ధముగావున్నప్పుడు అతను నన్ను ఆలింగనము చేసుకున్నాడు, అప్పుడు అతన్ని ఒక్కమారుగా తిరస్కరిద్దామా అనిపించింది. కాని నేనుమాత్రం అలాగు చెయ్యలేదు.—అతడు చెప్పిన అసత్యాలకు నన్ను నేనే నిందించుకొని అసహ్యించుకొన్నాను.

గృహంచేరాక పరుగున నా గదిలోనికి వెళ్లి పరుపుమీదపడి పండ్లతో తలగడన గట్టిగాపట్టుకున్నాను. నేను ఆసమయాన్ని ఏడ్వలేకపోయాను. ఆ తరవాత లేచి ఆ రాత్రి అంతా గదిలో ఇటూ అటూ పచారు చేయడములోనే గడపాను. కిటికీ దగ్గరనుంచి గుమ్మానికి, గుమ్మముదగ్గరనుంచి కిటికీకి వెళ్తూవున్నసమయాన్ని నేను అనేకమారులు పిడికిళ్లుబిగించి కాళ్లతో నేలను మట్టాను. ఒకటి రెండుమారులు పిడికిలితో గవాక్షముమీద గ్రుద్ది అద్దాలశబ్దం విన్నాను. అలాగు అవస్థపడగా తెల్లవారేసరికి నిశ్శబ్దముతో కూడుకొన్నటువంటి కన్నీళ్లు ఆఖరుకు గాయపడిన నాహృదయ దుఃఖాన్ని తగ్గించినవి.

ఇది జరిగి చాలా దినాలు గడిచాయి. ... ... నాటినుంచి ఒంటరితనముతో కూడుకొన్నటువంటి నిరాశతో కూడినదినాలు యెన్నింటినో గడపాను...భయంకరమై సంబంధములేనటువంటి అభిప్రాయాలు నా హృదయాన్ని క్షోభపరుస్తూవున్నాయి. ఈ కల్లోల సమయంలో నాకు కొంచం శాంతం చేకూర్చగలిగినటువంటి ఆమహత్తరశక్తి యెక్కడ? ఏమైనది?

కాని నాప్రేమమూర్తిలోమాత్రము యెటువంటి మార్పున్నూ కనబడలేదు. ఆ రాత్రిలో—హృదయంలో వున్నటువంటిభారం అంతా బయటబడిపోయినట్లుగా అతను తేలికమువ్వవంటి హృదయంతో తిరుగుతూవున్నాడు. తన వర్తనలోగల లోపాన్ని నాకు తెలియనియ్యకుండా కొంతకాలముంచి ఆ తరవాత బయటబెట్టినందువల్ల నాహృదయంలో బ్రహ్మాండమైనటువంటి అలలుపడుతూ లేస్తూవున్నాయని అతడు గుర్తింపలేదు. అతను నాకు ప్రస్తుతం అపరిచితుడయాడు.—నా హృదయస్థమైన దుఃఖాన్ని అతనికి తెలిపి అతనికి వంతు యివ్వడానికి నాకు యిష్టములేదు.

... ... ...

పూర్తిగా అలసిపోయిన జంతువు లాగు కాళ్లు యీడ్చుకొంటూ మహానీరసంగా కాలంగడపుతూవున్నాను. నాకు యింతవరకు ఆనందకారణమైనటువంటి అంశాలు యిప్పుడొక్కమారుగా కష్టాలక్రింద మాసిపోయాయి. నేను యింక ముందుముందు యెవరి గృహములో ప్రవేశించి యెలా సంచరించవలెనో అన్నవిషయంగురించి చాలా

క్షోభపడుతూ వుండవలసిందిగా యేర్పడింది. ప్రేమమూర్తి చూపుతూవుండేటటువంటి ప్రేమ నాకు ఆగ్రహం కలిగిస్తూ చాలా కష్టకారణంగా కూడా వుంటూవుంది. అతడు యితరస్త్రీలను యెలాగు ఆలింగనము చేస్తూవుండేవాడో అను కొంటూ ఆ దృశ్యాలు యిలావుంటవని నాలో నేను అనుకొంటూవుంటాను. ఇందువల్ల నాహృదయం యెలాగు పరితపించిపోతూవున్నదో నాలో యెంతటి ఆగ్రహం ఆ సమయములందు బయలు దేరుతూవుందో యిక్కడ వివరించి కాగితము మీదమాత్రం నేను పెట్టలేను.

అతని గత జీవితం మా యిద్దరమధ్యను వొక చిన్నగోడను అడ్డంగా నిర్మించింది అని యిప్పుడిప్పుడే నా ప్రేమమూర్తి అర్థం చేసుకుంటూ వున్నాడు. ఈ అడ్డాన్ని తన ప్రేమచేత, త్యాగం చేత, సత్క్రమవర్తనంచేత దాటుతానని అతను అంటాడు. కాని యిది అన్నంత సాధ్యమైన విషయమా?

శాంతభావాలను, మంచి చల్లని కాంతితోను నా ఆత్మ నిండివుండే సమయాలు అప్పుడప్పుడు వున్నాయి. అటువంటి సమయాలలో కొంత త్యాగం యితని విషయంలో అవసరమనిపిస్తుంది. ప్రేమమూర్తి తప్పిదాలను వొకమూలకు త్రోసివేసి అతని దుఃఖాన్ని ఉపశమింపజేసే వర్తనను ప్రదర్శించుదామా అనిపిస్తుంది. కాని అటువంటి క్షమాంపులు యీ పరిస్థితులలో అవసరమా కాదా అనికూడా నాకు తట్టుతూవుంటుంది. మానవజీవితంలో అనేకతప్పులు పొరపాటులు ఉండవచ్చు నిజమె, కాని పిడుగునకు బియ్యానికి ఒకటే మంత్రమన్నట్టుగా ఆత్మపవిత్రత వాంఛింపబడిన సమయాలలో కూడా అలాగునే విషయవిచారణ చెయ్యడమా?

... ... ...

నాకు తెలియని విషయాలగురించి వాదించడముగాని, తెలిసినట్టుగా వర్తించడముగాని నాకు అలవాటులేదు. అర్థంకాని విషయాలగురించి నేను తెలిసినట్టుగా వర్తించిన సమయం ఒక్కటికూడా వుండదని యిక్కడ నా హృదయముమీద చెయ్యి వేసుకొని వ్రాస్తున్నాను. సరియైన కారణంతో కూడుకొంటేనేగాని ఉద్రేకంవల్ల కలిగేమార్పుకాని అభిప్రాయంకాని న్యాయమని యెన్నడున్ను వాదించకూడదు.

అందువల్లనునే నేను సాంసారికసంబంధమైన విషయాలను తెలిపే పెక్కుగ్రంథాలను చదివాను వాటిని చదవడమువల్ల కొంతవరకు మొదటి సామాజికజీవనముయెడ నాకుగల అభిప్రాయాలు కొంతవరకు మారిపోయాయి. నిజము చాలావరకు యెటువంటి ముసుగుకూడాలేకుండా యెదట ప్రత్యక్షమైంది. మానవజీవితం కలుషపూరితమని అనుకున్నాను. అందువల్ల మానవజీవితాన్ని పూర్తిగా అసహ్యించుకొనాలి అని నేను నిశ్చయించుకొనలేదు. మానవునకు నైతికవర్తనము దుర్లభమని కూడా నేను అనుకోలేదు. నైతికవర్తనములోనే పవిత్రత అంతా యిమిడివుంది. ఆ అభిప్రాయం మాత్రం యెన్నటికిన్నీ మార్పు చెందదు. పురుషుడు పవిత్రజీవితాన్ని గడుపవచ్చును. స్త్రీనైతికవర్తనమును ప్రదర్శింపగలదు.

స్త్రీ యెలాగు నీతి నియమములను పాటించాలి అని పురుషుడు ఆదేశిస్తూ కోరుతూవుంటాడో అలాగే స్త్రీ కూడా పురుషుడు నైతికమార్గాన్ని అనుసరించాలి అని కోరడములో న్యాయవిరుద్ధమైన విషయం కొంచముకూడా లేదు: అన్యాయముగా పురుషుడు అబద్ధము లాడకూడదు. తన విధ్యుక్తధర్మాలను తాను నెరవేర్చాలి.

# కబీరు సుభాషితములు.

నీపైన కంటకములను విసరువానిమీద పరిమళభరితమగు గులాబీపుష్పమును విసరుము. అటు లొనరించుటవలన నీకడ యెల్లవేళలందును గులాబీ యుండును. కాని అతనికడ నాకంటకములు అంతరింపగలవు.

* * *

బలహీనులను బాధింపకుము. వారి నిట్టూర్పులు చాల బలవంతములు. మృతజంతువుయొక్క చర్మముతో చేయబడిన కొలిమితిత్తి ఇనుమునుకూడ భస్మీభూత మొనరించుచున్నది.

* * *

ఇతరులను మోసగించుటకన్న మోసగింపబడుటయే ఉత్తమము. మోసగింప బడుటయన అనుభవశాలివై ఆనంద మనుభవించుటకన్న వేరెద్దియును కాజాలదు. ఇతరులను మోసగించుట యన బాధను లోకమున వ్యాప్తిచేయుట యని అర్థము.

* * *

ప్రపంచమునకు రాగలిగిన మానవుడా! నీలోగల వక్రత్వము నంతటిని వదలుకొనుము. మహావిక్రయశాల త్వరలో మూయబడును గాన నీకు వలయు మంచివస్తువుల నన్నింటిని తీసికొనుము.

* * *

దాహము గొనినవానికి నిర్మలోదకము లిచ్చుటవలన నదీనదములందలి నీరములు ఆకరు కావు. అట్టులే పేదలకు దానము లిచ్చుటవలన ధనరాసులు తరిగిపోవు.

* * * *

వంశగౌరవ మొక్కటియే ప్రధానవిషయముగ తలంపబడు ప్రదేశమున కేగకుము; వారికి తండ్రియొక్క నామమే తెలియును గాని మానవునియొక్క విలువ తెలియదు.

* * *

ఆత్మైక్యత, ఏకాభిప్రాయము, కార్యసాధనానుకూలత, యెట నుండునో ఆ ప్రదేశమునకే నీవు వెడలుము. హృదయపారిశుద్ధ్యము గలవార లావిధముననే ఒకరి నొకరు ప్రేమించు కొనుచుందురు.

అవమానకరమగు వాక్యము నోటినుండి ఒంటిగనే వెలువడును; కాని దానికి ప్రతివాక్యము వెడలుచో అది విపరీతముగ పెరిగిపోవును; కనుక నీ వట్టికార్యమును చేయకుము. సమాధాన మీయకున్న అది ఒంటరిగనే అంత మందును.

* * * *

యాచించుట మృతినొందుటయేగాన నీవు యాచింపకుము. అత్యుత్తమ జ్ఞానులగు గురువులు అనుభవపూర్వకముగ నిర్ణయించిన దీవిషయము.

* * *

స్వపోషణార్థమై యాచించుటకన్న మృతినొందుటయే నాకు ఉత్తమము. కాని యితరులకై యాచింపవలసి వచ్చినచో అందులకు వెనుదీయక సంతోషమున యాచింతును. అందువలన అవమానితుడ నగుచున్నానని నే నెంతమాత్రమును తలంపను.

* * *

వృక్షము, నిర్మలోదక పూరిత సరోవరము, మేఘము, ఉత్తమపురుషుడు, యితరుల మంచికొరకే ప్రపంచమున వెలయుచుండును.

* * *

ఆగ్రహావేశులు, కపటస్వభావులు, ఉద్రేకపూరితులు, వీరు భగవంతుని ప్రేమింపలేరు. కులతత్వము, వర్ణభేదము వీటిని వదలగలవారలే భగవంతుని ప్రేమింపగలరు.

* * *

ప్రేమతత్వముతో నిండియుండని శరీరము శవమును భరించు గోరీవంటిది. జీవనములేకుండనే గాలి నూదగల విశ్వకర్మకుంపటితిత్తివలె నున్నది.

* * *

ఒకవ్యక్తిలో ప్రేమోదయమైనయెడల దానిని మూసియుంచుట కవకాశము లేదు. పెదవులతో ఆప్రేమోదంతము నావ్యక్తి బయటకు చెప్పకుండినను అతని కనులే ఆప్రేమను జాలిరూపమున వెల్లిగక్కును.

# నమ్మిన నమ్ముడు, లేకున్న లేదు.

50,000 ల యేండ్లనాటి ప్రశస్తమైన దంతములు సైబీరియా మంచుదిబ్బల నుండి త్రవ్వితీయబడినవి. ఇంతటి స్వచ్ఛత గలిగినదంతములు ఇంతవఱకు లభింపలేదనియు తెలియుచున్నది. వీటిని లండను నగరమందలి ప్రదర్శనశాలలో నుంచియున్నారు.

* * *

అమెరికాలో పసిపిల్లల వైద్యాలయములో సినిమాప్రదర్శనములు ఒసగబడుచున్నవి. పడకనుండి బాలబాలికలు లేవకుండగనే చూచుటకుగాను సినిమాచిత్రములు డాబా క్రిందిభాగమున చూపబడును. ఈ ప్రదర్శనముల మూలమున బాలబాలికలు తమ బాధను చాలవఱకు మరువగలుగుచున్నారనికూడ ప్రకటింపబడుచున్నది.

* * *

లండను జంతు ప్రదర్శనశాలలోని ఏనుగులకు సంవత్సరమున కొకమారు వంతున తైలస్నానము చేయించెదరు. ఆసమయమున అందునకై ప్రత్యేకముగ తయారుచేయబడిన తైలము ఒక్కొక్క ఏనుగునకు 8 గాలనులవంతున ఉపయోగమగుచున్నది. ఇందులకు చాల ధనమగుచున్నది.

* * *

పొగవల్ల పెద్దపెద్ద నగరములకు అపారమగు నష్టము వాటిల్లుచున్నది.

లండనునకు 6,815,000 పౌనులు, మాంచిస్టరునకు 2,900.000 పౌనులు, లివర్‌పూల్‌నకు 2,308,000 పౌనులు, షెఫీల్డునకు 1,277,000 పౌనులును నష్టము వాటిల్లుచున్నది.

* * *

ఆడుజట్టిమిడత ఒక్కొక్కతడవకు 600 మొదలు 800 గ్రుడ్లు పెట్టును. ఒక యేడాదిలో ఒక ఆడుజట్టి మిడుతవలన 1,50,000 మొదలు 400,000 జీవములు ఉత్పత్తియగుచున్నవి.

* * *

చాల సూక్ష్మములగు శాస్త్రీయ యంత్ర నిర్మాణములందు ఒకవిధమగు సాలీళ్ళ పట్టులయొక్క దారము లుపయోగింపబడుచున్నవి,

* * *

తఱుచుగ స్త్రీలు ఉద్రేకమునకు లోనుకారు. కాబట్టి స్త్రీలు పురుషులకన్న ఎ

క్కువకాలము జీవించెదరని అనుభవశాలినియగు నొకవృద్ధురాలు తెలుపుచున్నది.

* * *

అంటార్కిటిక్ భాగములందు వ్యాధులకు మూలకారణములగు క్రిమికీటకములు జీవింపలేవు. అందువలన ప్రపంచములో నింతటి ఆరోగ్యవంతమగు ప్రదేశము వేఱొకటి లేదని భావింపబడుచున్నది.

* * *

న్యూయార్కు నగరమున ట్రాము బండిలో ముందుబల్లమీద కూరుచుండి ఒకడు వార్తాపత్రిక చూచుచుండగ వెనుక బల్లమీదనున్న యాతడు నిలచి ఎదుటివాని పత్రికనుండి చదివినందుకు న్యాయస్థానమున విచారింపబడి 3 పౌనులు జరిమానా విధింపబడెను.

* * *

లండనులో 1,12,000 మోటారు సైకిళ్ళు, 2,50,000 అద్దెమోటారు కార్లు 91000 సామాను మోయుబండ్లు కలవు.

* * *

ఒక ఔన్సు పరిమళద్రవ్యమును పుష్పములనుండి తయారుచేయుటకు [illegible]రూపాయలగుచో అదే పరిమళము గల కృత్రిమపు పరిమళద్రవ్యమును చేయుట కొక రూపాయమాత్రమే యగుచున్నది. అందువలన పుష్పములనుండి పరిమళములను గ్రహించు ఫ్రాంసుదేశమందలి వ్యాపారము విపరీతముగ నశించుచున్నది.

బెర్లిను నగరములో 44000 మోటారుసైకిళ్లు, 55,000 మోటారుకార్లు, 16,[illegible]00 సామానుబండ్లు కలవు.

* * *

సినిమా పరిశ్రమకు ప్రపంచములో ముఖ్యస్థానమగు హాలీవుడ్‌లో ఆశ్చర్యకరమగు వింతవింత విషయములు వెలువడుచుండును. ఒక ప్రత్యేక సినిమా ఫిలిమునటకుడు వివాహసమస్యనుగురించి మాటలాడుచు 25 వేల పౌనులు ఉండినగాని యువకుడు వివాహ మాడరాదని తెలిపియున్నాడు.

* * *

లండనులో దొరసానులు సినిమాలకు వచ్చుసమయమున కుక్కలను తీసికొని వచ్చుట మామూలైపోయినది. అందువలన వాటికై ఒక ప్రత్యేకస్థలము నేర్పాటు చేయబడినది.

* * *

అందచందములకు విపరీతముగ తంటాలుపడెడు లండను ఆధునిక బాలికలవలె అంత యెక్కువగ సాధారణస్త్రీలు చెడియుండ లేదని ఒక ఉపాధ్యాయురాలు తన యభిప్రాయము నొసగియున్నది.

* * *

చంద్రమండలమునకు మానవుడు ప్రయాణ మొనరించుట కవకాశమున్నచో భూమిమీద 175 పౌనుల భారమున్న మానవుడు చంద్రమండలమున కేగుసరికి 29 పౌనులే తూగును.

చలన చిత్రరంగము.

# సినిమాపరిశ్రమ-హిందూదేశం.

శ్రీ శ్రీనివాస.

హిందూదేశం ఇతర పరిశ్రమలలో ఎట్లాగున్నా సినిమాపరిశ్రమలోమాత్రం విడవకుండా పనిచేస్తోంది. కొద్దోగొప్పోలాభంకూడ పొందుతోంది. పడిపోయిన హిందూదేశపుటార్థికస్థితికి ఇదొక ఆధారసూచకమని చెప్పవచ్చును.
సినిమాపరిశ్రమ ప్రపంచకపుపరిశ్రమలన్నిటికంటె ఆర్థికవిషయంలోగాని సారస్వతాభివృద్ధికరవిషయంలోగాని అనేకరెట్లు గొప్పది. కాని మనవారు కేవలంస్వలాభానికే పాటుబడుచుండిరిగాని వేరువిషయమును గమనించుటలేదు. ఈదేశపు ఫిల్ములయొక్క ఛాయాచిత్రవిధానము (Photography) ఏమాత్రము బాగుగాలేదు. ఇదియొక పెద్దలోటు. తర్వాత ధనవ్యయమునకు వెరచి ఏ పురాణకథలనో లేక నెవరిచేతనో తక్కువడబ్బుకు వ్రాయించినవాటినో తీసికొనివచ్చి స్వల్పవేతనములకువచ్చిన విద్యాగంధముగాని, అర్థజ్ఞానంగాని లేనటువంటివారిచే నటింపచేసి ఫిల్ములు తయారుచేసి డబ్బు సంపాదించుచున్నారు.

సినిమా కేవలం మనుష్యునియొక్క వినోదమునకు మాత్రమేకాదు. సంఘ దురాచారముల నణచుటకును, దేశాభివృద్ధికినీ, జ్ఞానాభివృద్ధికిని పాటుపడవలెను. అట్లు చేయుచుండుటవల్లనే అమెరికాయొక్క హాలీవుడ్‌లో తయారైనఫిల్ములు ప్రపంచవిఖ్యాతి నందగల్గుచున్నాయి. ఈ విషయమును గమనించనియెడల మనదేశములో ఈ పరిశ్రమ యెక్కుడుకాలముండబోదు.

మాటలాడని ఫిల్ములుతీయడంలోనే పరిపూర్ణతనొందని హిందూదేశం టాకీలలో కొక్కసారిగా కంగారుపడి గంతేసింది. కొత్తకాబట్టి గాబరాగా చూసింది. ఎదురుగుండా నాటకంకత్తుకనబడింది. ఇంకేముంది టాకీలుకూడా నాటకాలులాగా తయారయాయి. నాటకాలలో పేరుపోయిన గాయకులంతా సినిమాలలో నాయకులవుతున్నారు. ఎద్దీనిందిరా అంటే దూడసికట్టెయ్య మన్నసామెతయింది. సినిమాలలో హావభావప్రకటనంగాని ఎక్కువప్రాధాన్యం పాటలూ పద్యాలుకావు. ఇవి యెక్కువైనకొలది ప్రాధాన్యానికి భంగంకల్గుతుంది. దానికే భంగంకల్గినప్పుడు సినిమాయొక్క అసలు ఉద్దేశ్యంచచ్చిపోయి కేవలంవినోదంలోకి దిగుతుంది స్థితి. కాబట్టి ముఖ్యంగా గమనించవలసినవిషయాలేమంటే సరియైన సారస్వతజ్ఞానం కలవాళ్లకే కనక, కథలువ్రాయడం, నటించటం, డైరెక్టుచెయ్యడం వొప్పజెప్పినట్లయితే ఫిల్ములలో సాధారణంగా వుండే లోపాలన్నీ మాయమవుతాయి. తర్వాత ధనవ్యయానికోర్చి ఛాయాచిత్రవిధాన్ని బాగుచెయ్యాలి. పాటలు పద్యాలు అక్కడక్కడుంటే అంతచిక్కుండదు. ఇవి మన ఫిలింకంపెనీలవారు ముఖ్యంగా గమనింపవలసిన విషయాలు.

# దేశదిమ్మరి.

మళ్లీ వచ్చింది శాసనసభలోకి యిదివరలో గానాల రామమూర్తిగారు అక్కడక్కడ చెపుతూ వచ్చిన గొడవ. విశ్వకర్మ కులపెద్దలవిషయం గురించి ఒకతీర్మానం. అందులో విషయం యిది: విశ్వకర్మసంఘంయొక్క ఆయాగ్రామాలలో వుండేటటువంటి కులపెద్దలు తమపెద్దతనం నిలువబెట్టుకొనడానికిగాను గవర్నమెంటుకు ఏటేటా నూరు రూపాయాలవంతున చెల్లిస్తూ రావాలి. ఆ తరువాత ఒక్కొక్క గ్రామంలోవున్న యీ సంఘీయులలో అధమం మూడువంతులమంది ఆయా పెద్దల పెద్దరికాన్ని అంగీకరించాలి. అటువంటిది లేకపోతే పెద్దరికంలేదన్నమాట.

ఈతీర్మానాన్ని రామ్మూర్తిగారే తెస్తారనుకుంటే తంగాళ్ గారిపేర శాసనసభలో వచ్చింది. తంగాళుగారు యీతీర్మానాన్ని ప్రవేశపెట్టగా రామమూర్తిగారు ఒక్క అరగంటసేపు ఆకాశం బ్రద్దలయ్యేటట్టుగా మాటాడుతూ బలపరచారు. అలాగు ఆయన బలపరుస్తూవున్న సమయాన్ని సభ్యులలో కొంతమంది విశ్రాంతి తీసుకున్నారు. కొంతమంది బయటకువెళ్లిపోయారు.

ఆ తరువాత ప్రభుత్వన్యాయశాఖా సభ్యుడు (Law Member) లేచి యిటువంటితీర్మానాలకు యిది తావుకాదనీ, ప్రభుత్వం యిటువంటి వాటిలో కలుగజేసికొనగలదని తలవడము పొరబాటనీ చెప్పుతూ సభాకాలాన్ని యీవిధంగా వ్యర్థపుచ్చడము యెంతమాత్రమును బాగాలేదన్నట్టు చెప్పారు.

రామమూర్తిగారు లేచి ఉపసంహరించుకొంటామన్నారు.

కాని తీర్మానంతెచ్చింది ఒకరైతే బలపరచినాయన యేవిధాన్ని ఉపసంహరించుకోగలడు? అతనికి యేంహక్కుంది?—సరే పాపం రామ్మూర్తిగారు కూచున్నారు తరవాత క్రిందామీదా పెడితే తంగాళుగారు ఆ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

ఇటువంటి తీర్మానాలు శాసనసభలలోకి యెందుకు తెస్తారా అని ఆశ్చర్యవేస్తుంది. ఇదివరలో గానాల రామమూర్తిగారే విశ్వకర్మశిశువుల బిల్లంటూ వొకదాన్నితీసుకువచ్చి హడావుడిచేసి తీరా ఆబిల్లు ఎజండాలో వచ్చేసరికల్లా సభలోవుండకుండా బయటకుజారారు. అందువల్ల ఆ బిల్లును రామమూర్తిగారు ఉపసంహరించుకొన్నారని తేలింది. తరవాత యింతకన్నా మంచిబిల్లు తేదలచుకున్నాను కాబట్టి మొదటిదివదలి వేయబడిందన్న సంజాయిషీ బయల్దేరింది. ఆ తెలివితేటలు మొదటనే ప్రదర్శించివుండి పూర్తిగా ఉపయోగపడేబిల్లునే అప్పుడు యెందుకు ప్రవేశపెట్టివుండరాదు?—ఇదంతా యేదోవొకటి సంఘంకోసం చేస్తూవున్నట్టుగా కనపరచడానికి చేస్తూవున్నట్టుగావుందిగాని పనిచేయదలుచుకొన్నట్టుగా కనబడడములేదని విశ్వకర్మసంఘీయులే కొందరు అభిప్రాయపడుతూవున్నారు.

* * *

29-10-31 తేదీనాడు తునిలో పల్లెవారిలో ఒకనికి వారి కులదేవతపూని ఆలయసమీపాన్ని జాతీయపతాకాన్ని ప్రతిష్ఠించమన్నదనీ అలాచేస్తే వ్యాధులేవీరాకుండాచేస్తానని వాగ్దానమిచ్చిందనీ ప్రజలు అదేవిధంగా ఊరేగింపుసాగించి పండ్లుకాయలు, ఫలహారాలు, కర్పూరము అర్పించారనీ నవంబరు 5-వ తేదీ ఆంధ్రపత్రికలోని గ్రామవార్తగా వెలువడింది.

ఇటువంటి మూఢనమ్మకాలు అరవదేశంలోనే యెక్కువగా వున్నాయంటే ఆంధ్రదేశంలోను కూడా యెక్కువ అవుతున్నవి.

ఇదివరలో బెజవాడలో ఒక బ్రాహ్మడికి కల రావడము ఆకల ననుసరించి ఉదయమే లేచి ఆ బ్రాహ్మడు హడావడిచేసి ఉత్సవంతో వెళ్లి కల ననుసరించి నూతిలో కొందరినిదింపి అందులో వున్న సాహెబులపీరును తీయించినట్టు ఆ పీరుకు మహామహాత్మ్యమున్నయట్లు ప్రకటింపబడింది. ఆ బ్రాహ్మడు వాటినుంచీ ప్రతియేటా పీర్ల పండుగకు పీర్ల పంజానిలపి ఉత్సవం చేస్తూవున్నాడు. ఇంకేముంది బ్రాహ్మణపీరుకు మహత్యముందని ప్రాకింపబడింది. కానుకలు వరిసిపోతుంటవి ఆదినాలలో. ఇటువంటివే యింకావున్నవి. ప్రజాబాహుళ్యానికి అవసరమయ్యే సాధారణాంశాలకు అనవసరంగా దైవసంబంధం అంటగట్టడమువల్ల ఉన్న నమ్మకముకూడా నశిస్తుంది.

* * *

మనవాళ్లదే ముతుకహాస్యమని యిప్పుడు అనుకొనేవాళ్లు చాలామందివున్నారు. యూరపుఖండంలో అంతకన్నా ముతుకహాస్యముంది. గత శతాబ్దములోని హాస్యములో కొన్ని సాధారమైన విషయాలు ఒక ఆంగ్లపత్రికలో ప్రకటింపబడ్డాయి యిటీవల. వాటిని మచ్చుచూడండి—.

ఒక యువతి—ప్రపంచం చుట్టుకొలత యెంత వుంటుంది?

యువకుడు—ప్రేయసీ, అది 20 అంగుళాలకు యెక్కువవుండదు (అంటూ ఆమె నడుముచుట్టూ చేతిని పోనిచ్చాడు.

* * *

బంధుజనులంతా భోజనం చేస్తూవున్నారు. యజమానురాలు పొడుగాటి శిరోజములతో కూచునివుంది. ఆమె కేశములనుచూచి అంతా మెచ్చుకొనేవారు. "నేను ముసలిదాన్ని అవుతూవున్నట్లుంది, నాతల (వెంట్రుకలు) పోతూవున్నవి" అంది యజమానురాలు.

ఆమెప్రక్కనేకూచున్న అమాయకుడగు ఆమెకొడుకు తల్లి పొడుగాటివెంట్రుకలు తగిలించుకొన్నదనియెరిగి "అమ్మా, అవిపోతవని నీకుభయముంటే రాత్రి బీరువాలో పెట్టినపుడు తాళం వెయ్యి, యింక అవిపోవు" అన్నాడు.

* * *

ఇద్దరు స్త్రీలు యింటిదగ్గరవున్నారు. ఇంట మగవాళ్లులేరు. అంతా యెక్కడకో వెళ్లారు. యిటువంటి సమయంలో దొంగలువస్తే యేంచేయగలం అనేమాటవచ్చింది. ఆ యిద్దరుస్త్రీలు దొంగవస్తే యేంచెయ్యాలో అది వాళ్లు ముందుగా ప్రదర్శింపతలచారు. ఒక స్త్రీ అన్న ఉపయోగించే పెద్దకత్తిపట్టుకుంది, రెండవ ఆమె గండ్రగొడలి పట్టుకుంది. ఇంతలో బల్లక్రిందనుంచి ఒకయెలుక బయటకు చప్పుడుతో వచ్చింది. కత్తిబట్టుకున్నావిడ మూర్ఛపడిపోయింది. రెండవ ఆవిడబల్లమీద యెక్కితే ప్రమాదముండదనుకొని యెగరబోయి నలభై రూపాయల అద్దంపగులగొట్టింది.

—అగ్నిహోత్రుడు.

———o———

బ్రిటిషుదేశములో జనించిన వ్యక్తులు సగటున 58 యేండ్లు బ్రతికెదరు. భారతభూమిలో సగటున ఆయుర్దాయము 27 మొదలు 28 వరకు మాత్రమే కలదు.

* * *

అమెరికాయందలి కొన్నిపక్షులు గంటకు 50 మొదలు 60 మైళ్ళవడితో యెగురగలవని ఒక పరిశోధకుడు ప్రకటించియున్నాడు.

# స్త్రీ సౌందర్యానికి శస్త్రచికిత్స.

పాశ్చాత్యదేశములలో కృత్రిమ సౌందర్యపిపాస యెక్కువగావుంది. వయసు కారణమున అంతరించిన సౌందర్యమును పునరుద్ధరించుకొనడానికని పాశ్చాత్యస్త్రీలు తీవ్రప్రయత్నాలు చేస్తూవున్నారు. ఈ సౌందర్యపోషణకు, సౌందర్యపిపాసకు ఫ్రాంసు దేశము పేరుపొందివుంది. సౌందర్యపోషణకు ప్రతి స్త్రీపురుషుడున్ను ప్రయత్నించవలసిందె. కాని కృత్రిమసాధనలమూలమున విపరీతంగా తంటాలుపడడము యెంత మాత్రమున్ను మంచిదికాదు. పూర్వము 15, 16 శతాబ్దములలో పారిస్‌నగరములోని స్త్రీలు కాళ్లకు జోళ్లు తొడుగుకొన్నప్పుడు ఐదువ్రేళ్లు వుండడమువల్ల అందం తక్కువగావుంది కనుక నాలుగువేళ్లేవుంటే బాగావుంటుందని కాళ్లచిటికెనవ్రేళ్లు తెగగోయించుకొనేవాళ్లు. ఇటువంటి వెర్రిప్రయత్నాలు చాలా జరుగుతూవుండేవి. నేటికిని ఆ పారిస్‌నగరములో Beauty Saloons పేర సౌందర్యపోషణమునకు కృతిమవిధానములు అనుసరించే మందిరములు కలవు. నేడు ఫ్రాంసుదేశాన్ని అమెరికాదేశం యెన్నో విధాలమించివుంది. ముసలితనంలోకూడా ముడుతలులేని ముఖసౌందర్యం వుండాలని అమెరికా స్త్రీలవాంఛ; అందువల్ల సౌందర్యపోషణమునకని యేదవినా క్రొత్తపద్ధతి బయల్దేరిందనగానే ఆ చికిత్సపొందడానికి స్త్రీలు విరగబడిపోతూవున్నారు. గతవత్సరం ఒక అమెరికాదేశంలోనే 4,000 టన్నుల ముఖము మెరుగు పౌడరు (Face Pouder), 52,000 టన్నుల దేహపారిశుధ్యపుముద్ద (Cleansing Cream), 26,000 టన్నుల చర్మమునకు మెరుగుబెట్టు ద్రవపదార్థము (Skin lotions), 19,000 టన్నుల సౌందర్యమిచ్చు ద్రవపదార్థములు (Complexion lotions) 2,000 రోగ్ అను పదార్థము స్త్రీలచే వాడబడినవి.

ఈ బాహ్యప్రక్రియలతో తృప్తినొందని అమెరికను స్త్రీ సౌందర్యమునకని శస్త్రచికిత్సకూడ గావించుకొనుచున్నది. ఇటీవల న్యూయార్కు నగరములో 1500 స్త్రీలు సమావేశమైయుండగా (Plastic surgeon) అనబడు నీ శాఖావైద్యుడు ముఖసౌందర్యపోషణా విషయమున తాను క్రొత్తగా కనిపెట్టియుండిన విధానమును

ప్రదర్శించెను. ఈ సౌందర్య శస్త్రచికిత్సవలన ప్రమాదములుకలవని తెలిసియు 60 యేండ్ల స్త్రీ ఆ చికిత్సకు సిద్ధమాయెను. ఆమె ముఖముమీద చాలా ముడుతలు కలవు. ఆదిలో వైద్యుడు వివరముగ ఆ ముడుతలయొక్క లోతునకు సంబంధించిన వివరములను ప్రేక్షకవర్గానికి తెలిపాడు. ఆ తరువాత శస్త్రచికిత్స సాగించాడు. ఆ చికిత్స సాగుతూంటే ప్రేక్షకవర్గంలో నలువురైదువురు స్త్రీలు స్పృహతప్పి పడిపోయారు. వాళ్లను దాదులు సభావరణమునుండి తీసుకువెళ్లారు. వైద్యుడు శస్త్రచికిత్సను పూర్తిచేసి ఆమెను ప్రేక్షకవర్గానికి ప్రదర్శించాడు. ఆమె ముఖంలో అంతకుముందువుండిన ముడుతలన్ని మాయమైనవి. స్త్రీలు ఆశ్చర్యపడ్డారు. వైద్యుడు చెంపల ప్రాంతానగల చర్మాన్ని సున్నితంగా పైకెత్తి లాగి చెవులవెనక వెంట్రుకలక్రింద భాగమున కుట్టేశాడు. స్త్రీలంతా యీపద్ధతి బాగావున్నదన్నారు. పదిహేను దినాలు గడచినతరువాత కుట్లు విప్పేశాడు.

ముక్కులు తెగగోయించడము, కనురెప్పలు యెత్తించి కుట్టించుకొనడము పెద్ద నోరును మరుగుపరచుకొనడానికి పెదవులు కుట్టించుకొనడము చెలరేగుతూవున్నాయి. ముఖ్యంగా న్యూయార్కునగరంలో సౌందర్యపోషక వైద్యాలయములు విపరీతంగా పెరిగిపోతూ వున్నాయి. ఇదియొక వెఱ్ఱి.

---


# నవ్వు పువ్వులు.



పుల్లయ్య—నేను వ్రాసినవ్రాత శివయ్యహృదయానికి గాఢంగా తగిలిందా?

వెంకయ్య—ఆ తగలడమేమిటి! దూసుకొనిపోయి ఆఖరుకు గుండెసీరసంపట్టుకుని చచ్చేంతపనిచేసింది.

* * * *



దుకాణదారు—ఇది నల్లులకు మందు, యిది దోమలకుమందు.

క్రేతకుడు—ఈమందులు నిజంగాపనిచేస్తాయా?

దుకాణదారు—అదంతా మీ కెందుకు, వీటిని తీసికు వెళ్లారంటే మళ్లీమళ్లీ నన్ను వెతుక్కుంటారు.


* * * *



మాధవరావు:—ఏమిటి! నీ భార్య ఫోటోను యెపుడూనీదగ్గరే వుంచుకుంటావే! పెళ్లామంటే యెంతటిధ్యానం!

శివయ్య:—ఆ! అదిగాదు, నాకు యెప్పుడన్నా యింటికి వెళ్ళాలని బుద్ధిపుడితే అప్పుడు నాభార్య ఫోటో చూస్తాను, దానితో యింటిధ్యానం పోయి అసహ్యం పుడుతుంది.


* * *



మొదటి బుద్ధిమంతుడు—వాడు నన్ను 'ఓరి బుద్ధిహీనుడా'! అని తిట్టాడు చూడు!

రెండవ బుద్ధిమంతుడు—నాకు తెలియనే తెలియదే, నీవు యెప్పటినుండి యిలామారావు?

* * *




డాక్టరు:—మీశరీరంలో యేరోగమున్ను లేదు. మీకుగలది ఒక్కటే, అది సోమరితనం.

స్థూలకాయుడు:—ఔనండి, సోమరితనమని నేనెరుగుదును. నాభార్య పనికివెళ్ళమని చంపుకొని తింటూవుంది. దానితో చెప్పాలి, సోమరితనానికి యేదన్నా సాధారణంగా అర్థం కాని వైద్యసంబంధమైన మాట చెప్పండి.

* * *

ఒకడు ఒక పిల్లవానిని వెంటబెట్టుకొని క్షౌరం చేసే సెలూనులోనికి వచ్చి క్షౌరం చేయించుకున్నాడు. తరవాత పిల్లవానికి క్షౌరంచేయమన్నాడు. మంగలి పిల్లవానికి క్షౌరంచేస్తూ వుండగా పెద్దవాడు ''యిక్కడ చుట్టలు వున్నాయా?'' అని అడిగాడు.



మంగలి:—ఆయ్యా, లేవండి, యీ మలుపులో దుకాణంవుంది, అక్కడ దొరుకుతవి.

పెద్ద:—''సరే నేనువెళ్లి తెచ్చుకుంటా నీవు క్రాపు చేస్తూవుండు'' అనిఅతడువెళ్లాడు.

మంగలి, కుర్రవానికి క్రాపు పూర్తిచేశాడు. పదిహేను నిముషాలయింది కాని అతడు రాలేదు.

మంగలి—(కుర్రవానితో) ఇదేమిటి, మీ నాన్నగారు వెళ్లి పావుగంటైంది యింకారాలేదే!

కుర్రవాడు—అతడు మా నాన్నకాడు.

మంగలి—మరెవరు?


కుర్రవాడు — నేను దారిలో ఆడుకొంటూవుండగా అత నెవరోవచ్చి డబ్బు ఖర్చులేకుండా క్షౌరం చేయిస్తాను వస్తావా? అన్నాడు. సరే అని వచ్చాను.

ప్రయాణీకుడు:—ఈ మూడు పెట్టెలు తీసుకు రాడానికి యేమిచ్చుకుంటావు?


కార్మికుడు:—మూడణాలు దయచెయ్యండి.

ప్రయాణీకుడు:—చాలా యెక్కువ, యేమన్నా తగ్గించు.

కార్మికుడు:—అలా అయితే రెండు పెట్టెలు మోస్తానులెండి, రెండు అణాలు ఇద్దురు గాని—



* * *




1 2

1 యువకుడు—నా విషయం మీయమ్మతో చెప్పావా?

యువతి—ఏమని?

2 నా ప్రేమ గట్లువిరిగేలాగు ప్రవహిస్తుందని—?



3 4

3 యువతి—చెప్పాను.

యువకుడు—అందుకు మీయమ్మ యేమన్నారు?

4 అంతలాగు ప్రవహిస్తూవుంటే యింకో వైపుగట్టు విరగగొట్టమన్నారు.

# బర్మాయాత్ర.

(ఒక యాత్రికుడు.)

బర్మారాష్ట్రంచూడాలన్న కుతూహలం నాకు చాలయేళ్లనుంచీవుంది. ఇందుకు అనేక కారణాలువున్నాయి. బర్మాలో లక్షాయేభై వేలకెక్కువ మంది ఆంధ్రులున్నారు. ఆరాష్ట్రంయొక్క ముఖ్యమతం నా అభిమానమతమైన బౌద్ధమతం. ఆ దేశంనుంచే మనకు కావలసినకిరసనాయిలు, టేకుకర్ర వింతవింత పక్షులు వగయిరా వస్తువులు వస్తూవుంటవి. వీటన్నింటినీమించి బర్మావాళ్ల జీవితంగురించి చాలావిన్నాను. అందువల్ల ఆదేశం చూడాలన్న ఆస ఒకనాటికి యింకొకనాటికి యెక్కువ అయింది.

పూర్వం మనతెనుగువాళ్లు యెక్కువగా కాకినాడదగ్గిర కోరంగి, ఆ తరవాత ఆ చివరనున్న గోపాలపురమునుండి రంగూను వెళ్తూవుండేవారు. ఇప్పటికీకూడా రంగూనువెళ్లే ఆంధ్రకార్మికులు ఆ నగరాలకే గుమిగూడతారు. ఆ కారణంచేత ఆదిలో బర్మనులు ఆంధ్రులను కోరంగీలనేవారు. ఈమాట యెలాగువచ్చిందో అర్థంచేసికొనలేని అరవసోదరులు సహజమయిన వికారపద్ధతి ననుసరించి "తెలుంగుకొరుకు రంగూన్‌ల కోరంగూ కోరంగూపేర్" (అంటే రంగూనులో తెలుగువాళ్లకు కోతులు అనిపేరు, కోతికి అరవములో కోరంగు అందురు) అని చెప్పుతారు. కాని యీ కోరంగీ నామము యిప్పుడు మాయమైపోయింది. ఆంధ్రులను రంగూనులో యిప్పుడు 'తెలింగీ' అంటారు.

నేను అక్టోబరు 10-వ తేదిన మదరాసునుంచి ప్రయాణమై పదమూడవతేదీకి రంగూను చేరుకున్నాను. సముద్రప్రయాణంచేయడం నా జీవితంలో యిదే ప్రథమం. మదరాసుకు ఉత్తరాన్ని నాలుగు డిగ్రీలలోనే రంగూనువుంది, ఆ కారణంచేత ఓడ భూమికి కొంతదూరంలోనే వెళ్తూవుంటుంది. అలాగని భూమికనబడుతూవుందనిమాత్రం తలవరాదు.

మదరాసునుంచి బర్మా యించుమించు వెయ్యిమైళ్ళదూరముంది. మూడవనాటి మధ్యాహ్నము మాకు సముద్రముమీద లంకకు మలేదీవులకువెళ్తూవున్న రెండువోడలు కనబడ్డాయి. ఆరాత్రే యెనిమిదిగంటల సమయాన్ని నలుభైయేభైమైళ్ళదూరాన వున్నటువంటి బెస్సైన్ దీపస్థంబముయొక్క కాంతికనబడింది. ఇరావతీ డెల్టాయొక్క పశ్చిమపుకొనయే బెస్సైన్. అక్కడనుండి పన్నెండుగంటల ప్రయాణానంతరము మావోడ రంగూను చేరుతుంది. తరుచు రంగూను ప్రయాణంచేస్తూవుండే వాళ్లు యీదీపస్తంబపు కాంతికోసం యెదురుచూస్తూవుంటారనీ అది కనపడకపోతే నీరు యెదురుపోటులోవుంటుందని అందువల్ల ప్రయాణం చాలా యెక్కువకాలం చెయ్యవలసివుంటుందనీ, దీపంకనబడితే నీటిపోటు అనుకూలంగావుందనీ అందువల్ల ప్రయాణంత్వరలోకాగలదనీ చెప్పారు. ఇంతవరకును సముద్రపునీరు నల్లగాకనబడిందికాని ఐరావతినదికి నూటయేబదిమైళ్ల దూరములోనున్న సముద్రపునీటిరంగుమాత్రము వొక్కమారుగా మారినట్టుగా కనబడింది.

ఓడయొక్క గమనము కొంతవరకు తగ్గింది. ఆ నదిలో అక్కడక్కడ యిసుకమేటవేసికొని వున్న కారణంచేత నదియొక్క దక్షిణపుతీరాన్నే వోడకనబడింది.

ఉదయం యేడుగంటలయింది. ఉన్నతమైన వృక్షాగ్రములు కొంతవరకు భూభాగము మాకు కొంచంగా కనబడడము మొదలయింది.

(సశేషము.)

టెలిగ్రాఫ్ అడ్రస్. టెలిఫోను నెంబరు. పోస్టుబాక్సు నెంబరు.
''ఆనందబోధిని'' మదరాసు. 3005 167
కార్యాలయము :—లాయర్ చిన్నతంబి మొదలివీధి, సౌకార్పేట్, మదరాసు.

# ఆనందబోధిని.

## ప్రతి మాసారంభమున వెలువడు సచిత్ర పత్రిక.

**సంవత్సర చందా 1-రూపాయ మాత్రమే.**

ఈ పెద్ద పత్రిక సంవత్సర చందా 1 రూపాయి. సింగపూర్ పెనాంగ్, మలేయాప్రాంతము లందుండు వారు సం॥ చందా రు 1-4-0 చెల్లించ వలయును.

ఏడాదిమధ్య చందాదారులుగ చేరువారికి వెనుకటి సంచికలన్నియుకూడ పంపబడును. అట్లు సంవత్సరము మొదటినుండి పన్నెండు సంచికలు అందజేయబడును.

పత్రిక చందాధనము బహు స్వల్పమగుటచేత చందా ధనమును చందా దారులు మనియార్డరు మూలమున పంపునెడల అనవసరనష్టము కాకుండును. వీ. పీ. మూలమున పత్రిక పంపుమను నెడల నాలుగు అణాలు అదనపు నష్టము కలుగును. కనుక చందాదారులు చందాను మనియార్డరు ద్వారానే పంపుట ఉత్తమము. విలాసము మార్చు చందాదారులు ముందునెల 25 వ తేదీలోపుగ మాకార్యాలయమునకు తెలియజేయవలయును. పత్రికలు అందనిచో మొదటి తేదీ మొదలు పదవ తేదీ లోపుగ కార్యాలయమునకు వ్రాయవలెను. అట్లు నియమిత కాలమునకు వ్రాయనివారు సంచికకు 2 అణాలు పంపిననే గాని విడిసంచికలు బడయలేరు.

### వ్యాసకర్తలు

వ్యాసములను పంపువారు పేజీకి ఒక ప్రక్కనే విడి యక్షరముల వ్రాయవలయును. వ్యాసములు క్లుప్తముగ నుండి పది పావుటావులకు మంచకూడదు. దూషణ, నిందాపూర్వకమగు వ్యాసములు ప్రకటింపబడవు. కార్యాలయమునకు పంపబడిన వ్యాసములు తిరిగి పంపబడవుగాన వ్యాసకర్తలు వ్యాసముల నంపుముందు నకళ్లనుంచుకొనవలెను. ఇందువచ్చు కథలు వ్యాసములు మున్నగువాటిలోన వచ్చు నామములు అంశములు కేవలము కల్పితమైయుండి యెవ్వరినిగాని యుద్దేశించివ్రాయబడి యుండవు.

### ప్రకటన చార్జీలు

మా కార్యాలయమునుండి వెలువడుచున్న ఆనందబోధిని తమిళ మాస, వార పత్రికలు పదునైదు వత్సరములనుండిసకాలమున వెలువడుచు ప్రజాదరణమునకు పాత్రమై వేలకొలది చందాదారులను కలిగియున్నవి. అట్టులే ప్రతి ఆంధ్రగృహము నలంకరింప జేయవలయునను తలంపుతో యీ పత్రిక చందా బహుస్వల్పముగ నిర్ణయించితిమి. తక్కువచందాగల యీపత్రిక యెట్లు ప్రజాదరణను బడయుచున్నదో ఆంధ్ర మహాజనులూహింపగలరు. ఈపత్రికయందు ప్రకటనలు గావించు వర్తకులు చాల లాభమునందగలరు. ఒక నెలకు ప్రకటనలకు యీ దిగువ రీతి చార్జీ చేయబడును.

1 పేజీకి—రు. 20-0-0 ½ పేజీకి—రు. 12-0-0 ¼ పేజీకి—రు. 6-8-0

ఇంకను వివరములను కోరువారు కార్యాలయమునకు వ్రాయవలయును.

''ఆనందబోధిని'' కార్యాలయము,
పోస్టుబాక్సు నెం. 167, మద్రాసు.

# నారాయణ సంజీవి

## తైలము



ఈ అపూర్వమైన తైలముయొక్క ప్రభావమును విశేషించి వ్రాయనలవిగాదు. వేయేల! యీ తైలమును వారమునకు రెండు స్నానములు వంతున 10 స్నానములు చేయువారికి తీరని పైత్యము, పాండు దినములు జెందిన వాతజ్వరములు, 13 విధములజన్ని, గొంతు నరములలో గలుగు వ్యాధులను అస్తిపెట్టు, అస్తిజ్వరం, కపాళశూళ, కండ్లమంట, తీట, గజ్జి, వవ్వ, పీనసం, ఒంటితలనొప్పి మొదలగు అనేక వ్యాధులను స్వస్థపఱచిదేహమునకు కాంతియున్ను సౌఖ్యమున్ను జ్ఞాపకశక్తియున్ను యిచ్చి కండ్లకు మంచిప్రకాశము కలుగజేయును.

ఎల్లప్పుడు చదువుటయందే మనసు యుంచు ప్లీడర్లు, చదువరులు, విద్యార్థులు విలేజీ మునసీపులు, కరణములు, జడ్జీలు వుపాధ్యాయులు మొదలగు యావన్మందిన్ని ఈ తైలమును రాచుకొని స్నానముచేసినయెడల వాండ్లకు గలుగు పుష్ణము మైకము, తలచుట్టుట, సోమరితనము, కండ్లమంట ఈ వ్యాధులన్నిటిని ఖడించును.

వీనిధర 15 తులములుగల డబ్బి 1-కి 1-0-0.

# వెంట్రుక లూడ చేయు

## చూర్ణము

ఈ చూర్ణము కొంచెంతీసి నీటిలో కలిపి రంగించి రోమములుండుచోటికి పట్టించి 5 నిమిషములుంచి దళసరి కాగితముక్కతోగాని, తాటియాకుతోగాని ఊడ్చితీసినచో మందు పట్టించిన స్థలమున రోమం సులభముగా నూడిపోవును. మంటలు, మాడిపోవుట మున్నగునవి యుండవు. బుడ్డి 1-కి 0-8-0.

నరసిన వెంట్రుకలను

# నలుపుజేయు తైలము




దీనికంటె యెక్కువయగు తైలము యీ భూమండలమున లేదు. ప్రస్తుతము అనేకవిధములుగ తయారు చేయబడి విక్రయించుచున్న కప్పు తైలములు వెంట్రుకలను నలుపుజేయక; బెస్తవెంట్రుకలవలె యెరుపుగాను, నలుపుగాను, బూడిదరంగుగాను చేసి వికారము కలిగించుచున్నది. మాయొక్క తైలము నరసినవెంట్రుకలకు పూసిన 5-నిమిషములలోగా నల్లనివెంట్రుకలవలెజేయును మిగుల కాంతియునిచ్చును. పైజెప్పిన వికారస్వరూపములు వీటియందుండవు. దీని చరిమినతర్వాత ముఖలక్షణమున్ను కలుగుటవలన వయోధిక్యము గల వారున్ను బాలురవలె కనబడుదురు. ఇదినిజము.

సీసా 1-కి ధర 1-0-0

ఫ్రెంచిదేశపు అందమైన శయ్యాగృహ పటములుగల

# ఫోటో ఆల్బము

స్పెషలుగా ఫ్రాన్సుదేశమందలి చక్కని సుందరీమణులయొక్క ఫోటోలనుండి తయారు చేయబడినది. పడకటింట్లలోను, బంగళాలలోను, అలంకారముగా నుంచుకొతగిన పటములివియే. వలపు పుట్టించునట్టి నానావిధములగు పటములిందులో నున్నవి గనుక శృంగారచేష్టల తెగగుల నిపటముల మూలముగా జూచి యానందించవచ్చును. 12 పటములుగల ఒక ఆల్బం వెల 1-12-0.



# అయఃతంగ ద్రావకము

భుజ అయః కాంతసంజీవి-యగు ద్రావకంబుగా
భయంబెంతయుగా లేక-పానంబు సేయగు
వయోవంతుండై కామ- వాంఛాప్రసక్తిగా
జయంబొందు నిక్కంబు సందేహమేలా

ధాతువృద్ధికి సేవింప దగిన **లోహము** ఇనుము. ఇనుముతిన్న వారికి నఱపు, ముదుసలితనము లేదని అగస్త్యాదులు వచించియున్నారు. దీనిని సేవించుటచే మునుపుండిన బలముకన్న విశేష బలము నిచ్చును. ఈ ద్రావకమును కొని సేవించి గుణములను గ్రహింపుడు.

## ద్రావక సేవనముచే గలుగు గుణములు

1. ఉష్ణముచే రాలెడు వెంట్రుకలు పెరుగును, 2. కాలుచేతులు, కండ్లమంటలు పోవును, 8, ముఖమునకు తేజస్సు నిచ్చును, 4. వాతమును ఉష్ణమును పోగొట్టును, 5. కాళ్ళు చేతుల దుర్బలము నణచి నొప్పులను పోగొట్టును, 6. ఆకలిని జీర్ణశక్తిని కలిగించును, 7. సడలిన నరములు బలిష్ఠముగ జేయును, 8. పచ్చ కామిలా, పాండువు, గుల్మము, కాళ్ళుచేతులువాపు, గుండెనొప్పి కలవారు 8-రోజులు సేవించిన జాలును. నెత్తురుపుష్టిలేనివారు 40 రోజులు దీని కొని సేవించిన జాలును. రోగములు పోయి సుఖమును పొందుదురు.

(అర్ధమండలం) 20 రోజులకువచ్చు మందు 1-0-0 (ఒకబడలం) 40 రోజులకువచ్చు మందు 1-12-0

# క్రృష్ణసంజీవి




ఈ ఔషధము వల్ల కుదురునట్టి వ్యాధులు. తలనొప్పులు, పార్శ్వనొప్పులు, బెణుకు, చిడుములు, గాయములు, వాపులు, దగ్గు, తేలుకాటు వీటి నన్నిటిని కుదుర్చుటకు ఇది దివ్యౌషధము. ఈ మందును నొప్పికలిగియుండుచోట 2 లేక 3 నిముషములు బాగా మర్దనా చేసిన నొప్పులన్నియు మాయమగును. పసి పిల్లలకు కలుగు శైత్య నొప్పులకు సహా దీని వాడవచ్చును. ఇది ఒక్కొక్క కుటుంబములోను, ప్రతి ప్రయాణస్థులచేతిలోను యుండితీర వలయును.

దీని ధర బుడ్డి 1-కి 0-8-0, 12 బుడ్లు 5-0-0.

# "జి క్యూర్" అను మేహ తెలుపును

మూడు దినములలో నయముచేయును.

వేశ్యలతోడను, రోగులతోడను, అనేక స్త్రీలతోడను, సంసర్గము చేయుటవల్లను, యెల్లప్పుడును కామోపభోగమునందే యిచ్ఛగల వారగుట చేతను, అట్టివారికి అత్యుష్ణముచేత మేహరోగము, సవాయిపుండ్లు, ఒరిశెగడ్డలు, తెలుపు, పసుపు, పచ్చ మున్నగు నానా విధ రోగములు గల్గుచున్నవి. వాటిలో ముఖ్యముగా ప్రమేహము మూత్రకృచ్ఛ్రము, మూత్రనాళమందు మంటలు, తెలుపు వ్యాధి, బట్టంటు మున్నగు క్రూరమగు వ్యాధులకు యిది మిక్కిలి అనుకూలమైన మందనుట నిశ్చయము. ఇందు విరేచనము కలుగజేయునట్టి గుణములేదు. పథ్యములేదు. దీనిని ఉపయోగించు పద్ధతి మందుతోటి నంపబడును. బుడ్డి 1-కి 1-0-0

# ధనలక్ష్మీ కంపెని, సౌకార్ పేట, మదరాసు.

అనేకులచేత యోగ్యతాపత్రములు పొందిన రిజిష్టర్డు ట్రేడుమార్కుగల


వెంట్రుకలు పెరుగు

## శకుంతలా పరిమళ తైలము



ఈ తైలములోగల రమణీయమగు వాసన చెప్ప నలవిగాదు. తలకు చరిమిరుపూసికొనిన ఇరుగు పొరుగు ఇండ్లకుకూడా వాసన ఘుమాయించును. వెంట్రుకలనుచక్కగ పెరుగనిచ్చును మెదడునకు చలవకలుగనిచ్చును. కండ్లకు చల్లదనమునిచ్చును, మెదడు యందుండు రోగములను శుభ్రముగా నివారించి కంటి యందు నీరుకారడం, తలలోనుండు కురుపులు, వెంట్రుకలు పగులుట, మయకం, తలత్రిప్పుట, దేహమునందు తీట, గజ్జి, నవ్వ, చమటగబ్బు, కలబందకంపు, మనోవ్యాకులం, జ్ఞాపకమరుపు మొదలగునవి పోగొట్టి జ్ఞాపకశక్తి కలుగఁజేయును. ముఖమునకు తేజస్సునిచ్చును. ప్రస్తుతము కొందరు వుపయోగములేని చమురును, లేనిపోని వర్ణనల వర్ణించి పెట్టలేని పేరుబెట్టి అనేక విధములుగా పత్రికలు ముద్రించి ప్రచురించుచున్నారు, అటువంటి డాంభికపుమాటలనునమ్మి మోసపోవలదు. కొందరు మమ్ముల ప్రోత్సాహపరచినందున ఈ చమురు అనేకవనమూలికల రసములతోను మనోహరమగు వాసనద్రవ్యములును చేర్చితయారు చేయించి వేలకొలది సీసాలు విక్రయించి అనేక యోగ్యతాపత్రములను పొందియున్నాము. ఒకసీసాకొని పరీక్షించిచూచిన నిజముతెలియును. 5 తులములు సీసా 1-కి 0-12-0.

## ఉదరక్రిమి సంహారబిళ్ళలు



ఈ బిళ్ళలో ఒక సంవత్సరపు శిశువులకు అర్ధబిళ్ళయును, ఇతరులకు ఒకటి లేక రెండుబిళ్ళలు చొప్పునను యిచ్చినయెడల కడుపులోనుండుచిరుపురుగులును ఏలికపాములును సునాయాసముగా బయలుపడును.

8-బిళ్ళలు 0-6-0

## కుండలాది తైలము



చెవిలో చీముకారుట చెవిలోఘోష చెవిపోట్లు పైత్యంయివీటిరను డైరక్షన్ నోటీసులో చెప్పినట్లు రెండుపూటలును రెండు మూడుబొట్లవంతున చెవిలోవిడిచి 2 నిమిషముల పిదప వంచి వేయవలయును.

ఒక ఔన్సు సీసా 1-కి 0-4-0

## నేత్రరోగనివారని తైలము



ఈ తైలము ప్రతిదినము వుదయం కన్నులకు వుపయోగించిన యెడల కన్నునొప్పి, పోట్లు, మూతపడుట, నీరు కమ్ముట, మబ్బుగా నుండుట, కన్నుమంటలు నేత్రవాపులు మొదలయిన వ్యాధులను హరించును. ఈతైలము వుపయోగించుతూ వచ్చినను నేత్రములకు చేడుపు లేక సులోచనము వేయకనే ఉండవచ్చును. డబ్బి 1-కి 0-8-0.



# వెంట్రుకలు పెరుగు

## సువాసన చుక్కలు

ఇవి మంచినూనెయందుగా లేక టెంకాయనూనెయందుగాని కలిపి ప్రతిదినము కురులకు రాసుకువచ్చినను కురులు మర్రి వూడలవలె పెరుగును ఇవి చరుముతూవచ్చిన పేనులు, చుండు ఇవి అన్నియు చేరక కురుపులురాక మెదడునకు బలముకలిగించును.

బుడ్డి 1-కి 12 అణాలు.

## నీలగిరి యూక్లిప్ట్స్ ఆయిల్





ప్రసిద్ధి జెందిన ఒక అనుభవ వయిద్యునివలన ఈ తైలము కనిపెట్టబడినది. ఇది వాంతిభేది, ప్లేగువ్యాధి, తేలు మొదలైన విషజంతువులకాటు, కత్తి వగైరాలతో నరుకుగాయములు, నరములు, సులుకు, వేడినీళ్లుతగిలి కొదిరిన బొబ్బలు, చితికిన బొబ్బలు, ఇంఫ్లూయంజా, మలేరియా, సకలవిధ జ్వరములు, దగ్గు, కక్కువాయి దగ్గు, వాయువు, పల్లుపోట్లు, పండ్లునొప్పి, తలనొప్పి, ఒంటి తలనొప్పి, కన్నుమంటలు మొదలయిన వ్యాధులను ఖండించదగిన ఈ దివ్యౌషధమును ఒకరుకొని ఉపయోగించిన మరొకరున్ను మిమ్ముల పలుమారు నడుగుదురు.

ఒకఅవున్సు బుడ్డి 1-కి 0-4-0, డజను 1-కి 2-8-0.

## 130 సామానులు అణగిన పెట్టి

దీని వెల రు. 2-12-0



దీని వెల రు. 2-12-0

సామానుల జాబితా:— 18 క్యారట్టు గోల్డుపాలీగల అందమయిన పౌటన్ పేనా 1, ఇమిటేషన్ రత్నపుంగరాలు 2, షర్టు గుండీలు 12, రవ్వలు పెట్టిన బ్రూచ్ 1, జపాన్ నూతనబొమ్మలు 6, అందమైన ముఖముచూచు అద్దము 1, దంతపు దువ్వెన 1, మడతకత్తి 1, అందమయిన సాదా కత్తి 1, కాంబినేషను నూతన బీగపు వుంగరమున్ను గొలుసున్ను 1, మేలయిన పెన్సిలు 12, పెన్సిలు మూతక్లిప్‌తోటి 1, పెన్ హోల్డరులు 6, మేలయిన నిబ్బులు 12, మనిపర్సు 1, ఇంకిబుడ్డి 1, ఇంకిమాత్రలు 12, సెంటుబుడ్డి 1, ట్రాన్స్‌ఫరు పటములు 32, అందమయినసేఫ్టీ పిన్నులు 25,

మొత్తం 18C సామానులుగల పెట్టి 1-కి 2-12-0,

## మిన్‌సారం అను స్కాంతవుంగరము



ఈ వుంగరమునయందు స్కాంతశక్తి యెప్పటికైనను చెడదు. ఈ వుంగరము వున్నంతవరకు దానియందుగల శక్తి మారదు. ఇవి బాలబాలికలు, స్త్రీ పురుషులు ఉపయోగించవచ్చును. వుంగరం 1-కి 1-8-0, వుంగరములు 8-కి 8-12-0.



## కాఫ్ కియూర్ అను క్షయహారి

ఈ మందు పుచ్చుకొనిన కఫదగ్గు, ఈడుపు దగ్గు, శ్వాసదగ్గు, క్షయదగ్గు, దగ్గుటవలన కలుగు గొంతు మంట, గొంతు కరకరపు, నిద్రలేకపోవుట, సీతలమైన వస్తువులను బుజించుట వలన కలుగు దగ్గు మొదలగు దగ్గులను ఖండించి కఫమును బయటికి వచ్చునట్లు చేయును. 4 దినములలోనే దీని గుణము తెలియగలదు.

ధర బుడ్డి 1-కి 1-0-0.

## దేవదారి సత్తునూనె



ఈ మహా దేవదారి నూనె అనేక వనమూలికల సరములు, మేలైన దేవదారిసత్తు, ఆవుపాలు మొదలగు యనేక సామానులుచేర్చి తయారుచేయబడినది.

ఈ నూనె వారమునకు రెండు మారులు శిరమున రాసుకొని తలఅంటు స్నానము చేస్తే కన్ను మంటలు, కంటిలో నీరు కారుట, చెవిలో పోట్లు, తలబారం, మెదురు ఉష్ణము, ఒంటితలనొప్పి, సాలేస్వరం, పైత్యపాండు, పచ్చకామాల. హస్తిజ్వరము, నాలుక యెండిపోవుట, కాళ్లు చేతులు మంటలు, శరీరము రము తెలుపగుట మొదలగు మేహ రోగములను నివారించును. ఈ నూనె తలకు రాస్తూ వచ్చుటవలన వెంట్రుకలు నల్లగాను నిడుపుగా పెరుగును వెంట్రుకలు కొనబగులుట, రాలుట। మొదలగున్న మానును, శరీరము పరిమళముగా నుండును. తలఅంటుస్నానము చేసిన దినమున సీతలమైన వస్తువులు బుజించకూడదు. పగటి నిద్ర, స్త్రీ సంభోగము మొదలగునవి పనికిరావు.

ధర ఒక సేరు నూనె డబ్బి 1-కి రూ 1-12-0.
అర సేరు ,, ,, 1-0-0.

## సర్వమేహ నివారని ద్రావకము

ఈ ప్రసిద్ధి చెందిన ద్రావకము, పుదయము సందాల రెండుపూటలు చొప్పున 10 దినములు పుచ్చుకొనిన బహుదినములుగా దేహములో యిమిడియుండు మేహరోగములు, మేహవాయువు, ధనుర్ వాతము, కాళ్లుపట్లు మేహము వల్ల కలుగు రణములు, పగల్లు, గ్రంధి మొదలగు వ్యాధులను కుదుర్చును. కటినపత్యములేదు. పాలు పెరుగు మొదలగునవన్నియు భుజించవచ్చును, విరేచనము, బలహీనము, ఆయాసము మొదలైనవి కలిగించక సుఖముగా వ్యాధినిఖండించును. ధర సీసా 1-కి 1-8-0.

గమనింపుడు! స్త్రీల పాలిటి వరప్రసాదము!! కొని పరీక్షించుడు!!!


## పుత్రసంతాన సంజీవినూనె



స్త్రీల యొక్క గర్భమున పురుగులుచేరి ఇంద్రియమును నాశపరచుటచేతను పదేపదే భోగేచ్ఛచేయుటవలనను గర్భగోశమునందు కండపెరిగి రక్తగడ్డయున్నను, వాయువు, పైత్యము చేరినను స్త్రీలకు గర్భము నిలువదు. అట్టివారు యీ నూనెను ఉదయం సాయంకాలములందు 1 లేక 3 దమ్మిడీలు తూనిక చొప్పున 15 రోజులు గవించినచో గర్భగోశమున నుండు ఆరువిధములగు రోగములను నివర్తించి వెంటనే గర్భము నిలుచునటులు చేయును.

ధర 1-కి 2-0-0.

# మన్మథస్తంభనమాత్రలు



స్నేహితులారా! అనేకులనేక రకములుగా తయారుచేసి అనేక పేర్లు కల్పించి పంపుచుండు మాత్రలను మీరు చవిచూచిరే యుందురు. అయితే గుణమును మాత్రము మీరెరిగియుండరనుట నిశ్చయము. మాయొక్క స్తభనమాత్రలట్టివి కావు. ఈమాత్రలలో నొకటి సాయంకాలము ఆరుగంటలకు నోటవేసుకొని మ్రింగి తర్వాత పాలు తాంబూలము వీటిని పుచ్చుకొన్న పిదప ప్రవర్తించి చూచినచో మహత్తయిన సుఖానందమును పొందగలరు. అనుభవించి చూచినవారికే దీని తత్త్వము తెలియును. ఈ మాత్రలను డైరెక్షనులో చెప్పినమేరకు 10 రోజులు సేవించిరేని పురుషసింహమువలె బలము, తామరపుష్పమువంటి ముఖకాంతియు, శౌర్యము, ధైర్యమున్ను కలుగును. పలుచబడిన యింద్రియమును గట్టిపరచుటకు దీనివంటిది వేరెందును లేదు. ఉపయోగించు విధము మందుతో కూడా పంపబడును. వెంటనే వ్రాయుడు. డబ్బి 1-కి 2-0-0.



# పురుషులు ఉపయోగించు రబ్బరుసాధనము

ఇదియొక అద్భుతమైన గొట్టము. పురుషులు సంభోగకాలమం దుపయోగించుటకై ప్రత్యేకముగా తయారుచేయబడినది. స్త్రీలకుండు అంటువ్యాధులను పొందకుండ అడ్డగించుటకు యీ సాధనముకంటే వేరేదియు ఉపాయము లేదు. దీనిని అందరునుపయోగించ వచ్చును. దీనివలన కీడేమియు గలుగదు.

ధర 1-కి 1-0-0.

# స్త్రీలు ఉపయోగింపదగిన సాధనము

శాస్త్ర పరిశీలన మొనర్చి గర్భనిరోధమున కిదియే యని తెలుసుకొనబడిన సాధన మిదియొకటియే. మేలైన రబ్బరుతో తయారు చేయబడినది. పట్టుదారముతో కూడ పంపబడును. పై చెప్పిన సాధనము నెట్లు వాడవలయునో ఆవిధానమును తెలుపునట్టి కాగితమును కూడ పంపెదము. పాశ్చాత్యులీగొట్టమునే ఉపగించుచున్నారు.

ధర 1-కి 2-8-0.

# కస్తూరి మాత్రలు



శరీరములో ఏయొక్క వ్యాధి కలుగకుండ యుండ కోరువారు, ప్రతిదినము భోజనానంతరము తాంబూలముతో గాని లేక ఉత్తినేగాని, ఈ మాత్రను సేవించుతూ వచ్చినట్లయితే, పడ్లనొప్పులు, అజీర్ణము, పైత్యవాయువు, జలదోషము, మొదలగు వ్యాధులను ఖండించును. జీర్ణశక్తి గలిగించి నోటియందున్న దుర్వాసన, నోటిపుండ్లును పోగొట్టును, గర్భిణీస్త్రీలు ఈమాత్రను సేవించిన ప్రసవకాలమందు గలుగు సీతలం, జన్ని, సైత్యం మొదలగువ్యాధులనుండి తప్పించుకొనవచ్చును.

పిల్లలనుండి పండు ముసలివాండ్రకును గలుగు కఫం, దగ్గు, కొంతులో గురగురపులు, జ్వరం, తలలో భారం, మొదలగు వ్యాధులకు వయస్సుకు తగినట్లు 2 మొదలు 4 మాత్రలు వరకు ఇచ్చిన గుణము కలుగును.

ధర బుడి 1-కి 0-12-0.

# సర్వ తేలు విషసంజీవిని

(రిజష్టర్ ట్రేడ్డుమార్కు)

మందు పడినతోడనే విషము పారిపోవును! ఏడ్పుతో వచ్చువారు నవ్వుతూ పోవలయును!!

ఈమందువల్ల గుణము లేదని ఋజువుచేయువారికి 100 రూపాయలు బహుమతి.




మనదేశములో ఈమందు ప్రతియింటిలోను ముఖ్యముగా యుండితీరవలయును. ఇది ఆంగ్ల, యునాని, ద్రవిడ, ఆంధ్ర వయిద్య నిపుణులవలన మెప్పుదలపొంది యున్నది. యెన్ని దినములు నిలువయుంచినను ఈమందుయొక్క గుణము మారదు. తేలు, నండ్రగబ్బ, జర్రి, పాము, ఎలుక, ఇంకను యితర విషజంతువుల విషములను రెండు నిముషములలో పరిశుద్ధముగా నివారణ కలుగచేయును,

ప్యాకెట్టు 1-కి 0-8-0.
తపాలా ఖర్చు 0-4-0.

ఒకేసారి 3 ప్యాకెట్లు కొనువారికి
తపాలాఖర్చుతో సహా 1-8-0.

,, 12 ప్యాకెట్లు కొనువారికి
తపాలఖర్చుతో సహా 5-0-0.

వర్తకులకు 100-కి 25 చొప్పున కమిషను యివ్వబడును.

# ఓటో లీల సెంటు




ఈ సెంటు మిక్కిలి వాసనగలది. దీనిని మీ యొక్క చేతిరుమాలులో లేక చొక్కామీద వేయించికొనిన 2 రోజులయినను వాసన మానవు. ఇందులో ఆల్కహోలు, సారాయం మొదలగు నవేమియు కలుపలేదు. ఈ సెంటు బహురమ్యమైన చిన్న పెట్టెలో చిన్న అద్దము మూదితోటి సొగసైన బుడ్డిలో ప్యాకుచేసియుండుట వల్ల క్రిందపడినను విరిగిపోవుటకున్ను వీలుపడదు. ట్రావిలింగు చేయునప్పుడు సదా జేబులోనే వుంచుకొనవచ్చును.

ఒక డ్రాం ధర 1-0-0. అర డ్రాం 0-10-0.

## శ్రీ పరమహంస సచ్చిదానంద యోగీశ్వరులవారిచే రచియింపబడిన గ్రంథములు.

| | రూ. | అ. |
|---|---|---|
| "జీవ బ్రహ్మైక్య రాజయోగ సారామృతము" మూడవకూర్పు, 1,276-పుటలును, 48-పటములును గలది. (కాలికోబయిండు) ... ... ... | 4 | 4 |
| "జీవ బ్రహ్మైక్యసార మంజరీద్విపద" 100-పుటలును, 2-పటములునుగలది. ... | 0 | 4 |
| గూఢార్థసంగ్రహసహిత శ్రీ భగవద్గీతాశాస్త్రము ఇది, 672-పుటలును, 8-పటములునుగలది. ... ... ... ... ... | 2 | 4 |
| శరీరదేవాలయ రహస్యార్థ పారిజాతము ... ... ... ... | 0 | 6 |
| శ్రీ కబీరుదాసుచరిత్రము ... ... ... ... ... | 2 | 4 |
| మన్మథశాస్త్రము ... ... ... ... ... | 0 | 12 |

# రతీమన్మథులవలె మీరుకూడ యేల సుఖముగ జీవింపరాదు?

శా స్త్రా ను కూ ల మ గు సం సా ర జీ వ న ము

యువతీ యువకుల సౌఖ్యవర్తనా విధానముల నెరుంగవలసిన అవశ్యకత యెంతేని గలదు.

రహస్యముల పేటిక! నవీనకామ కళానిధి.

పూర్వకాలమందు అంతఃపురమందలి రాజపుత్రస్త్రీలు కామశాస్త్రమును క్షుణ్ణముగ పఠించుచుండెడివారు. అట్లులే రాచయువకులుకూడ కామకళ నెరిగియుండెడివారు. అందు వలననే ఆకాలపు యువతీ యువకులు సౌఖ్యప్రదమగు సక్రమ శయ్యోగృహవర్తనా రహస్యముల నెరింగి చక్కగ వర్తించుచుండెడివారు. దానిమూలమున ఆదినములందు సంతృప్తి జీవితముండెడిది, నాడు అట్టి గ్రంథములందలి విషయములను స్వానుభవమునకు తెచ్చుకొనిన స్త్రీ పురుషులుండెడివారు. వారీశాస్త్రవ్యాప్తమునకు పాటువడెడువారు.

నేడట్టి ప్రత్యేకకృషి యొనర్చిన స్త్రీలుగాని పురుషులుకాని కానవచ్చుటలేదు. నాటి తాళపత్రగ్రంథములు కూడ యే మారుమాల రాజస్థానములందో చిక్కువడియున్నది, జనుల అందుబాటులో లేవు,

కాన యిటీవలనే మేముకొంత వ్యయ ప్రయాసలకు లోనై కామశాస్త్ర సంబంధమగు విషయముల నన్నింటిని సేకరించి వాటికి కాలానుగుణ్యముగ జతచేయ వలసిన నూతనాంశములను జతచేసి చిత్రపటములుచేర్చి,

# సతీపతికుతూహల రహస్యములు.

అను పేర ప్రచురించియున్నారము. యీ గ్రంథమందు యిరువది మూడు విపులప్రకరణములున్నవి. ఈ పెద్దగ్రంథమందు యువతీ యువకులందలి జాతులు, లక్షణములు, ఆచారములు, వర్తనా విధానములు, వారు వారు వాంఛించు సౌఖ్యమార్గములు మున్నగు నవన్నియు చక్కగ పొందుపరుపబడియున్నవి. నాయికా నాయకులు వారి వారి ప్రధానోద్దేశములు, వివాహ విధానములు, శయ్యలు, వాటియందలి స్త్రీ పురుష వర్తనలు, యువతీ యువకులకు ప్రేమ యెట్లు వెలయగలదు? అనుకూల వర్తనమును గలిగి దంపతులు సుఖించుటెట్లు బంధనలయొక్క యవసరము మున్నగువిషయములన్నియు యీ గ్రంథనుందు పొందుపరుప బడియున్నవి. కనుక యీ సతీ పతి కుతూహల రహస్యములను కొని చదువవలయును. ముద్దులొల్కురీతి ముచ్చటగ ముద్రింపబడిన యీ పెద్దగ్రంథమును ప్రతి యువతీ యువకుడు కొనితీరవలయును.

గ్రంథము వెల 1 కి రూ. 2. పోస్టుకర్చు అ. 7.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

రెండు గ్రంథములు ఒకేమారు కొనుచో పోస్టుఖర్చులను మేమే భరింతుము.

ఆపదనుండి రక్షించునది!

అందరిని యాదరించునది!!

సుప్రసిద్ధ ద్రవిడ గ్రంథకర్తయగు మూశి రాజగోపాల భూపతిగారి గ్రంథమున కనువాదము. డెమ్మి 250 పేజీలుగలది. 16 చిత్రపటములతో గూడినది. దళశరి కాగితములపై అచ్చువేయబడి అందముగ బైండుచేయబడినది.

వెల రూ. **1–4–0**. ఆనందబోధిని చందాదారులకు రూ. **1–0–0**.

పోస్టుఖర్చు ప్రత్యేకము.

# మతివంచన దీపిక.

ముఖ్యముగా గమనించ వలసిన విషయములు.

ధర్మదేవతయు, సత్యదేవతయు తలవిరబోసి నాట్యము చేసిన పుణ్యభూమియగు మన భరతఖండమున, కలిప్రవేశమునుండియు ప్రజలు ప్రకృతికి లోనై ధర్మచింతనుండి తప్పి యధర్మ చింతకు వశులై యల్లలాడుచున్నారు, దాని ఫలితముగ దేశమున క్షామదేవతయు, ప్రజలకు సోమరితనమును తాండవమాడుచున్నది, ఇట్టిస్థితికి దేశము పాల్పడుట వలన, వంచన, అబద్ధము, పంచమహాపాతకములు, కనివిని యెఱుగని విధములగు మోసములు, దినదినే క్రొత్తమాదిరీలుగ పరిణమించు వ్యాపారమున మోసము, వ్యవసాయమున మోసము, వేడుకలలోను మోసము, వైద్య మాంత్రికమున వంచన, జ్యోతిషమునను మోసము, హోటళ్ళలోను మోసము, రైలులోను మోసము, స్టీమరులోను మోసము, నీతిసభలలోను మోసము, దేశసేవలోను మోసము, దేవాలయములలో మోసము తటాకములలో మోసము, ఇటుల ప్రజలు ప్రవేశించు చోటెల్ల మోసములుగనే కనబడుచున్నది, ప్రపంచమంతయు నిటులే మోసమయముగ నుండుటచే, నిర్వాచకులగువారు ఇట్టి మోసముల జిక్కి పరితపించుచున్నారు. కాన నా మోసములకు వశులు కాకుండుట కీగ్రంథములో 121 మోసములు మిక్కిలి సాధనభూతముగ నుండునటుల వ్రాయు మోసకార్యములెటుల జరుగుచున్నదనియు దాని యాంతర్య రహస్యములు వీగ్రంథమున వివరముగ వ్రాయబడియున్నది. దీనిని చదువుట వలన వంచకుల మాయాజాలములనుండి తప్పి యన్నిటను జాగ్రతగలిగి యుందురనుట నిశ్చయము. మోసములకు జిక్కి చేతిద్రవ్యమును దారబోసికొనక సమర్థులై యుండుటకిది మార్గము తప్పక జూపును. ఇదిం గాక ద్రవిడభాషలో నప్పటికే మూడు ముద్రణలు అయిపోయి నాలుగవ ముద్రణ జరుగుచున్నవి.

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

ఆంధ్రము చదువు ఆంధ్రసోదరుడా!

## నీయంత నీవే ఇంగ్లీషు నేర్చుకొననిచ్చగలదా?

అటులైన నేడే ప్రారంభింపుము.

ఆంగ్లభాష యీ దినములం దందరికిని అవసరమై యున్నది, అట్టియవసరమున అందరును యీ భాషా పరిచయమును గలిగించుకొన వలయును, చిన్నతనమున అవకాశములు లేమిచే ఒక ఆంధ్రమునే చదువుకొని తమతమ పనులను సాగించుకొనుచుండు స్త్రీ పురుషులు నేడు స్వయముగ యింటియొద్ద చాల సులభముగ ఆంగ్లభాషను నేర్చుకొనుట కవకాశము కల్పింప బడినది. ఆంధ్రభాషా పరిచయముగలవారు నూతనమై విపులమైయున్న,

# ఆనంద ఆంగ్ల భాషా బోధిని.




వెంటనే తెప్పించి చదువుకొనవలయును, ఈ యుత్తమ గ్రంథము నిదివరలో వేలకొలది ఆంధ్రము తెలిసిన ఆంధ్రు లుపయోగించి ఇంగ్లీషు భాషను నేర్చుకొని యెక్కువ లాభము సంపాదించు చున్నారు. ఈ గ్రంథమందు అక్షరములు, వాటిఉచ్చారణ, పదములు, వాటిధ్వని, వాక్యములు, వాటి రూపము, వాక్యము నెట్లు సునాయాసముగ వ్రాయుట, ప్రయోగించుట మున్నగు విషయములన్నియు ఆంధ్రమునను, వాటిముందు ఆగ్లమునను వ్రాయబడి యున్నవి, ఉపాధ్యాయుడు లేకుండ, ఆ కొరతపాఠకునకు లేకుండ చేయగల దిదియొక్కటియె గ్రంథము.

ఈ గ్రంథసహాయమున ఆంగ్లమును చదువుట, వ్రాయను, సంభాషించుట కొలదిమాసములలోననే అలవాటుపడవచ్చును. పదివత్సరముల కాలములో నేర్చుకొను ఇంగ్లీషుభాష ఆరుమాసములలో నేర్చుకొనవచ్చును. ఈ ఉత్తమగ్రంథమందు ఆంగ్ల కథలు 16 నిండు పేజీలచిత్రములును గలవు. 728 పేజీల యీ బ్రహ్మగ్రంథము తెలుగు తెలిసిన ప్రతి ఆంధ్రుడును చదువవలయును.

పుస్తకము వెల 2 రూపాయిలు. పోస్టేజి 8 అణాలు.

ఆనందబోధిని చందాదారులకు రు. 1-10-0 పోస్టుఖర్చు ప్రత్యేకము.

ఈ పుస్తకము ద్రావిడభాషలో కూడ నున్నది. వెల రు. 2.

అత్యద్భుతములు! అపూర్వములు!! నీతిబోధకములు!!!

# కుటుంబ వినోద కథలు.

దీని వెల] ఈ పుస్తకమునందు అణిగియుండెడి 13 అద్భుతకథల సూచిక. [రూ. 1-8-0

1. పతివ్రతధర్మము, 2. ధనము వచ్చినటులేపోవును, తల్లి చేసినమేలు, 4. పైకము పంక్తియందు కులము పెంట యందు, 5. పాత్రమెఱింగి బిచ్చముపెట్టుము, 6. గోత్రమెఱింగి కన్యకనిమ్ము, 7. ప్రేమగల భార్యయుఁ దెలివిలేనిభర్తయు, 8. భర్తను సన్యసింపజేసిన భార్య, 9. భర్తనుజంపిన భార్య, 10. భార్యనుజంపిన భర్త, 11. నవనాగరికత, బాలాంబ చేసిన బహుమానము, 13. చిత్తమున గిలంగిన చిత్రాంగి లేక కంఠగ్నపిడి కామము.

మిత్రులారా! మన దేశమునందు ప్రతికుటుంబమునందును సోదరుల మూలముననో, జ్ఞాతుల మూలముననో, తల్లి దండ్రుల మూలముననో, పుత్రుల మూలముననో, పుత్రికల మూలముననో, అత్తమామల మూలముననో, అల్లుని మూలముననో, కోడలిమూలముననో, అవ్వమూలముననో, తాతమూలముననో, బంధువులమూలముననో, స్నేహితుల మూలముననో, నౌకరులమూలముననో, మఱి యితరుల మూలముననో, ఎట్టులో ఒకవిధమున మనస్తాపము లేర్పడి కలహములు క్రమక్రమముగా బెరిగి కోర్టులకెక్కునట్లు లేర్పడుటయును, కొట్లుదెబ్బలు, హత్యలు మున్నగు నవమానకరములగు సంభవము లేర్పడుటయు నీకాలమున సర్వసాధారణమైయున్నది. అట్టిఘోరములగు విపత్తులకు లోనైనకుటుంబము లీ "కుటుంబ వినోదకథలు" అను పుస్తకమునుగొని తమ కుటుంబములోనివారి కిచ్చినచో, వారిందలి నీతిబోధకములగు కథలను బఠించి సన్మార్గములనెఱింగి పైగనిన ఘోరవిపత్తులకు బాల్పడక దమజీవితమును నడపుకొనఁ గలుగుదురనుటకు సందియము లేదు.

| | | | | | |
|---|---|---|---|---|---|
| సకలసర్వగుణ అదృష్టదీపిక 1 భాగం | 0-10-0 | మహామంత్రరహస్యము | 2- 8-0 | రామగురుబోధామృతసారతత్వ విచారము | 0-12-0 |
| ,, ,, 2-వ భాగం | 0-14-0 | అగస్త్య పంచపక్షుల శాస్త్రము | 1- 8-0 | సత్యహరిశ్చంద్ర | 0-12-0 |
| పులిప్పాణి వైద్యరహస్యము | 1- 8-0 | పంచపాండవ అజ్ఞాతవాసము | 1- 8-0 | సరస్వతి కళ్యాణపాటలు | 0- 8-0 |
| ...శిక | 0- 8-0 | కాశీరామేశ్వర యాత్రాదర్పణము | 0-12-0 | | |

"ఆనందబోధిని" ఆఫీస్ పోస్టు బాక్సు నెం. 167, మదరాసు.

0- 8-0 ... 0-12-0

# మిత్రద్రోహము.

ఇదివఱకిట్టి నవల వెలువడలేదు? ఇది అపరాధాన్వేషక నవల? తిన్నయింటికి వాసాలెంచు దుష్టునివలె నొకడు స్నేహితునిమూలమున బాగుపడి స్నేహితుడు చెల్లుబడిగల వాడుకాగా తనసౌభాగ్యము లభింపకపోయెగదాయని వగచి తాను ఒకతెనుచంపి ఆనేరము నితనిపై మోపుట మొదలగునవి చాలయద్భుతముగను శోకరసపూరితముగా నుండును. నిగరెట్టుమూలమున నిజము బయలుపడుట.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 8 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు రు. 0-6-0 మాత్రమే.

# లీలా లేక సురేంద్ర నగరమణి.

భారతీయులందఱును రాజ భక్తిగలవారనుట కరతలామలకమువంటిది. అట్టి రాజభక్తి యీగ్రంథమున ననేకచోటులఁ గథారూపంబునఁ జూపఁబడియున్నది. "తిన్నయింటి వాసాలెంచుట" యను వార్యోక్తి యీకథలో వచ్చు అంకిరెడ్డి వృత్తాంతమును జక్కగా వివరింపఁ బడియున్నది. తనకు మేలు చేసినవారికిఁ గీడుచేయ దలంపుగొని యందులకై యీయింటికి రెడ్డిపన్నినకుట్రలు చదువఁజదువ నింపై శయావహంబై యుండును. తనకు ముందు వెనకలు దెలియని లీలా మదనమంజరులకు యోగిన చేసిన మహోపకారము అంకిరెడ్డితల దన్నినట్లులుండును. "రాజా నాడు వేధించిన దేవుడునిలిచి వేధించును" నీతిని దెలుపు వృత్తాంతముచదివి యెఱుంగఁదగినదేగాని నోటజెప్ప సాధ్యంబుగానిది. "బెదరిన వానికి లోకమంతయు పిశాచమయు" మన్నట్లు దైవప్రీతిగా సహాయముచేయవచ్చిన ధరణీరాజును గడ్డిదొంగయని భావించి యవమానకర కార్యంబుల లీలాచేయుట కరుణాశోకరసంబుల కాస్పదంబు. సకలసౌభాగ్యంబుల కాస్పదంబైన దైవవనంబు చూచుటకై లీలా ధరణీరాజులు, మదనమంజరీ మనమోహనులు అంకిరెడ్డి దర్వీకరుఁడు చేసినప్రయత్నములు చదువంజదువ నానందప్రాయమై యుండును. బాలురకు మాతృపితృభక్తియు, స్త్రీలకు పతియందలి ప్రేమయు పురుషులకు రాజవిశ్వాసమును వర్ధిల్లును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 1 0 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# యశోదర.

రాజాంతఃపురమునకు వెనుకప్రక్కనుండు తోటలో నొక ముదుసలి యాఁడుదయు నొకపడుచు నొక పొదరింటఁ గూర్చునియున్నారు. వారుండు చోటికే రాజప్రియయు వచ్చుచున్నవారు, ముదుసలిది నిజముగా నాఁడుదికాదు. ఆడవేషముఁ దాల్చిన యొక ముసలిజోస్యుఁడు రాజునకు ప్రియుఁడు, అంతఃపురమునుండు వారియొద్దనే రాజమర్మంబుల నెఱింగి జోస్యము చెప్పుచుండెడివాడు, పలుదినములదొంగ యొకనాటికిఁజిక్కునని నేటికి వీఁడు రాజునొద్దఁజిక్కును. మిగులసారవంతము చదివినగాని యిందలిరుచి తెలియదు. చక్రవర్తికడకు నొకసందేశముగొని యశోధరవచ్చుచుండ ధీరభిలుండను నొక దొంగ ఆమెనెత్తికొనిపోబడెను. దీనిచదివినవారికే నన్నియుఁ జక్కగాఁదేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0-12-0.

ఆనందబోధిని చందాదారులకు 0-10-0 మాత్రమే.

# శ్రీ నానాజీవ వాదకట్టళి

శ్రీ నానాజీవ వాదకట్టళి అను శ్రీ నానాజీవ వాద ఏర్పాటు గ్రంథము శ్రీ శేషాద్రి శివులచే వ్రాయబడి శ్రీ చిన్మయానంద స్వాములవారిచే ఆంధ్రీకరింపబడి చిన్నసైజున ముద్రింపబడినవి. ఇందు ప్రకృతిరూపము, జీవుల నిరూపణములు, కర్మంత్రయముల స్వభావములు, తత్వముల క్రియలవిధము మున్నగు విషయములయందు పొందుపరుపబడినవి. చిత్రపటములతో కూడిన ఈగ్రంథమును ఆధ్యాత్మిక చింతనముగల ప్రతియాంధ్రుడును చదువవలయును. వెల 8 అణాలు.

# మాయా రాక్షసుని జయించిన మనోరమ.

ఇందొక పడతి తనపతిని గానక యతని కట్టి విపత్తు మూడినదోయని యెంచి, పురుష వేషంబుధరించి వెదుకబోవుటయు, నాయాదేశంబుల ప్రజలకుం గల కష్టంబుల నివర్తింపఁజేయుచు, నచటచట వివాహంబులాడుచు నాకన్నెలకుఁ దగుబుద్ధులం జెప్పి వారిని దనకు సహాయులుగా జేసికొనుచు దనమగని నుంచియుండిన రాక్షసునింజంపి తావివాహం బాడిన కన్యలఁ దనమగనికి బెండ్లి చేయుట మొదలగు మనోహరంబులగు కథలతో నిండి చెవులకింపయి చదువఁ బెంపయియున్నది. పురుషులే గాక స్త్రీలును దీనింగొని చదివిన భర్తలయెడ తమకుండవలసిన భయభక్తులు వలపులు మొదలగునవి యెఱుంగనగును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# సహోదర ప్రేమ

ఇది దొరతనమువారి వలన పాఠశాలలకు అంగీకరింపబడి యున్నది.

ఈ పై పేరునుగల క్రొత్తనవలవంటిదాని నిదివఱకెన్నడును జదివియు వినియునుండరు ఇందొకడు తనతమ్ముని యాత్మహత్యనుండి తప్పింప నానేరంబు వన్నదియే చేసినటుల నిందమోపుట మిగుల పరితాపకరంబుగను నాశ్చర్య జనకంబుగా నుండును తల్లియది సత్యమనినమ్మి పుత్రునిద్వేషించుట యధికపరితాపము నిచ్చును. తమ్ముడుచేసిన నేరంబును దానుజేసినటుల నొప్పుకొనుట కరుణాభరంబై యుండును. అదియిదియను నేందుకు, ఈకథయందు పితృమాతృభక్తి పుత్రవాత్సల్యము సోదరసౌహార్ధము మొదలగు నీతులనుదెలుపుచు రసంబులకొకరమై చదువువారికి వినువారికి నింపును సొంపును గలిగించుచుండును, చదివి యానందించినవారికి నీనవలాయందలి స్వారస్యము తేటపడును.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# జగదేకరంభ.

జగదేకరంభయన నీమదియే జగదేకరంభ రంభయన దేహసౌందర్యముచే తెలుగంటివారిని మెప్పించు నది యని యనుకొనకుడు, ఈ పతివ్రతామతల్లికొ కథను జదివిచూడుడు, సౌందర్య మొకటియేగాక కులవిద్యాతారుణ్య సౌజన్య శ్రీబలదాన శౌర్యకరుణాశోభితయై లోకుల నెటుల మెప్పించినదికందురు. అశ్లీల వాక్యంబులచేనిండిన పుస్తకముల మీసోదరీమణులకును భార్యలకిచ్చియేల మొగము ముడువఁ జేసెదరు? ఇందు సెట్టియశ్లీల భయములుండదు కథనాయకి పంచముఖ రాక్షసుని మాయోపాయము చేసి జంపుట చదువ జదువ మనోహరము. మనోరమ కథవలెనే యిందు నొకకథకు సాటిగాజెప్పు నుపకరలనేకముగలవు ప్రతికథయందును ఆనందముయాధసచుండును. చదువు వారలకేగాని ఇతరలకు పట్టిదము పట్టుపడనిదగుటచేత గ్రంథమునుకొని చదివి యానందింపుడు.

గ్లేసు కాగితం ప్రతి 1-కి 0 10 0 తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-8-0 మాత్రమే.

# అతల యార్భాటమున కోర్వని కోడండ్ర ప్రలాపము

ఈ పుస్తకమును నత్తలగువారలు ఆర్భాటంబులమాని తమకోడండ్రను కూతుండ్రవలె భావించి వారికి వలయునవి సమకూర్తురను తలంపుతో వెలియిడనుంకించితిమి. దీనియందు అత్తలైనవారలు తమ కోడండ్రను యేరీతిని వేపుకొనితిందురో యాపతుద్ధ లన్నియు నెనిమిది గోడండ్ర సంవాదములో ముగింపడియున్నది. ఈ పుస్తకము మాత్రము కోరువారు వాటిధరతోటి అర్ధణాబిళ్ళ పంపవలయును. వెల అ.2.

# ఐరోపాఖండ యుద్ధ చరిత్రము.

గతించిన 8 సం॥ ఐరోపాఖండమున జరిగిన ఘోరయుద్ధమును గుఱించిన చరిత్రమంతయు నొకటి యువదలక ఆరంభము మొదలు ముగియునంత వఱకును గొప్పపుస్తకరూపముగ వ్రాసి యెన్నటికు పయోగించునటులఁ బ్రకటించియున్నాము. ఈ మహాసంగ్రామములకు కారణములు, గతించిన 100 యేండ్లనుండ బహువిధంబుల నేర్పడుచుండినవి. ఐరోపియా చరిత్రముల నుండియు, ఐరోపియా పత్త్రికలనుండియు నాకారణంబుల గైకొని విస్తరించి వ్రాసి యుద్ధముచేయు విధాయకంబులను యుద్ధమునందు నడచుకొనఁదగిన ప్రవర్తనలనువివరించి ‹‹ఐరోపాఖండ యుద్ధచరిత్రము›› అనుపేర వెలియిడియున్నాము ఐరోపా ఖండమునందలి రాజాంగవిషయంబుల సులభముగ నెఱింగికొనుటకు ఈగ్రంథము పెద్దచరిత్రముగను, ముఖ్యాధారముగను పనికివచ్చునటుల తేటతెనుగున వ్రాయబడియున్నది. యుద్ధమున వాడుకొను ఆయుధములును, వాని నిర్మాణములును అనేక చిత్రపటములచేఁ జక్కగాఁ దెలియునటులఁ జూపబడియున్నది. చిత్రపటములనగా ఫోటోయెత్తి దానినుండి సిద్ధపఱుపఁబడిన అఫ్టోన్ పటములు. ఈ యుద్ధచరిత్రమునకనియే మేలైనవిగా దాదాపు 100 పటములు గలవు.

గ్లేసుకాగితములలో ముద్రించినది 1, 2 భాగములు రూ. 1-0-0. తపాలఖర్చులు వేరు.

ఆనందబోధిని చందాదారులకు 0-12-0 మాత్రమే.

# సహదేవశాస్త్రము.

వెల 2 అణాలు.

గొడ్లకు చికిత్సచేయు గ్రంథము. పద్యమునకు తాత్పర్యము.

ఈ గ్రంథమున ఇదివరకు పద్యములు మాత్రముండునది. అవి తప్పుల తడకయై చదువుట కసాధ్యమై కండ్లకు తెలియని అక్షరములతో ముద్రించి యుండెను. ఆతప్పులుగల పద్యములను చదివి ఒక అర్థమునకు మరొక అర్థము జేయునట్లుండెను. అట్టిలోపములను నివారించి పద్యములను చక్కగ సవరించి వాటికి తగిన అర్థములతో తాత్పర్యము వ్రాయబడియున్నది. వీటిని చదివి పశువులకుగల రోగములను గుర్తెరిగి రోగమునకు తగినట్లు ఔషధముల నివ్వవచ్చును. ఔషధములు తయారుచేయు విధమునూలుడ చక్కగా వ్రాయబడియున్నవి.

# హస్తరేఖాశాస్త్రము



విశదముగా తెలియగల 300 చిత్రములతోగూడి స్త్రీ, బాలురు సైతము చదువుట కనుకూలించు తేటతెల్లంబగు నాంధ్ర వచనరూపమగు నీగ్రంథముచేత ఆయుస్సు, వివాహలాభము, గుణము, భక్తి, బుద్ధి, అదృష్టము. సంతానము, లౌకిక సుఖము, వ్యాజ్యము, శక్తి ఐశ్వర్యము, గండము, జయము, వ్యాధి, ఋణము, అపాయము, మోసము, జ్ఞానము, దుఃఖము, కార్యసిద్ధి, దయ, మరణము మొదలగు ననేకవిషయములను సులభముగా దెలిసికొనవచ్చును. ఇంకను. విధిప్రేరణము, జీవిత రహస్యములను తెలియఁజేయుటకై గల్గుసాధనంబులన్నింటిలోను యిది యగ్రస్థానంబును వహించియున్నది. భూత భవిష్య ద్వర్తమానంబులని చెప్పబడు త్రికాల వృత్తాంతంబులను దెలియుటకు ఈ గ్రంథము కల్పవృక్షము వంటిదని దీని సామూలాగ్రము ఒక్కమాఱు చదువువారే చెప్పసాహసింతురనుట నెంతయు సందియంబులేదు. దీని వెల 2-0-0.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| అహల్య | 1 | 0 | 0 | శ్రీకృష్ణమి శ్రీయ దశా...్తి నిర్ణయము | 1 | 8 | 0 |
| పంచపాండవుల వనవాసము | 0 | 8 | 0 | నవనీతారిష్టము | 0 | 8 | 0 |
| దాంపత్య రహస్యములు | 1 | 0 | 0 | సహస్ర శిరచ్ఛేద అపూర్వ చింతామణి 2-వ భాగము | 2 | 0 | 0 |
| శ్రీరామ అశ్వమేధయాగము కాలికోబయిండు | 2 | 8 | 0 | సుజ్ఞానరత్నావళి | 0 | 8 | 0 |

| | |
|---|---|
| జ్ఞానప్రదీపిక అను మలయాళ ప్రశ్నలు. | 1-8-0 |
| ,, గ్లేసు కాలికో | 2-0-0 |
| పడకటింటి రహస్యాలు | 1-0-0 |
| ,, గ్లేసు. | 1-8-0 |
| ,, లండన్ రాయల్ ఎడిషన్ | 2-0-0 |
| సమ్మోహనశాస్త్రము అందు అదృష్ట రాజము (ప్రాక్టికల్ మెస్మరిసమ్ అందు హిప్నాటిసమ్) గ్లేసు | 1-8-0 |
| ఇందుకు అభ్యాసనాచక్రము | 0-4-0 |
| శ్రీ సీతారామాంజనేయ సంవాదము టీకాతాత్పర్య విశేషార్థ సహితము | 3-3-9 |
| ,, కాలికో | 3-0-0 |
| ,, గ్లేసు కాలికో | 8-8-0 |
| రసయోగ రత్నాకరము, తాత్పర్య సహితం | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| ,, గ్లేసు కాలికోబయిండు | 1-4-0 |
| వైద్యవిధానము గ్లేసు | 0-8-0 |
| ,, కాలికో బైయిండు | 0-12-0 |
| షర్బతు పాక రత్నావళి గ్లేసు | 0-6-0 |
| సుశ్రుత శారీరస్థానము పటములతో చిన్న సైజు గ్లేసు కాలికోబయిండు | 2-8-0 |
| నాడీ నిదానము | 0-3-0 |
| అనుపమానమంజరి గ్లేసు | 0-8-0 |
| సర్పశాస్త్రము గ్లేసు | 0-8-0 |
| బృహజ్జాతకము క్రొత్త కూర్పు | 1-8-0 |
| ,, గ్లేసు చక్కని కాలికో బయిండు | 2-0-0 |
| సుశీల మైనావతి అను పతివ్రతా శిరోమణి యొక్క కథ. | 0-8-0 |
| శ్రీబాలవైద్యసుధాబ్ధి | 2-8-0 |
| పుట్టుమచ్చలఫలము | 0-2-0 |
| కాలగుణాదర్శనము అను శ్రీతిరుపతి వేంకటేశ్వర శతకము | 0-2-0 |
| కన్యకాంబా తారావళి ఇందు భక్తిరసమైన పద్యములు గలవు. | 0-2-0 |
| ఆంగ్లేయ ఔషధయోగములు | 0-12-0 |
| మనోవశ్యతత్త్వశాస్త్రము (హిప్నాటిసమ్) | 0-5-0 |
| శివస్తోత్రామృతము | 0-4-0 |
| వికటకథా నీతి ప్రభాసనము | 0-6-0 |
| కపట వేశ్యానాటకము-యక్షగానము | 0-10-0 |
| బాణాసుర యుద్ధము, పదము | 0-12-0 |
| జగత్ప్రసిద్ధమగు కల్కి పురాణము | 0-12-0 |
| ,, గ్లేసు | 1-0-0 |
| అష్టోత్తరశత సహస్రనామకదంబము | 1-0-0 |
| తెనాలి రామలింగని వినోద కథలు | 0-4-0 |
| నేనేదొంగను 170 పేజీలు గ్లేసు | 0-8-0 |
| శమంతసేన | 0-4-0 |
| మరకతవల్లి, నవల చిన్నసైజు గ్లేసు | 0-10-0 |
| ,, కాలికోబయిండు | 0-14-0 |
| స్త్రీపురుష ప్రేమ రహస్యములు | 1-0-0 |
| భజనకీర్తనలు | 0-6-0 |
| గృహస్థాశ్రమ రహస్యములు | 1-8-0 |
| నాగడి కూతురు | 0-2-0 |
| రామాబాయి (బొంబాయిలో జరిగినకథ) | 0-6-0 |
| భట్టి విక్రమాదిత్యుని కథ | 2-0-0 |
| శ్రీభక్తవిజయము | 0-8-0 |
| వినోద కథా కల్పవల్లి గ్లేసు కాలికో | 4-0-0 |
| సకల సర్పగుణ అదృష్ట దీపిక | 0-8-0 |
| పెద్దచ్చు వేమన పద్యములు | 2-0-0 |
| ,, గ్లేసు | 2-8-0 |
| సిద్ధమూలికా రహస్యము | 1-0-0 |
| నాబండ బ్రతుకు | 0-2-0 |
| మజిలీ కథలు | 1-0-0 |
| మొగముండ | 0-2-0 |
| హస్తశాస్త్రము 300 చిత్రములతో | 2-0-0 |
| పులిప్పాణి వయిద్య రహస్యము | 1-8-0 |
| శుష్కవేదాంతతమో భాస్కరము | 1-4-0 |
| మరణవేదన | 0-3-0 |
| మంత్రసాని శాస్త్రము | 1-0-0 |
| జన్మశాసనము సంతాన నిరోధము | 2-0-0 |
| చోర శోధకుడు (నవల) | 1-4-0 |
| సువర్ణకేసరి కృష్ణ సేన (నవల) | 1-0-0 |
| ప్రియ దర్శిని (నవల) | 1-4-0 |
| రత్నాబాయి ,, | 0-8-0 |
| కలియుగ దర్పణము (నాటకము) | 1-0-0 |
| మనోరమా విజయము ,, | 1-0-0 |
| ఆంధ్రవిజయము ,, | 1-0-0 |